


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 27-02-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 147 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఏపీకి తీర ప్రాంతం ఓ వరం

- విపత్తు నివారణకు ముందస్తు చర్యలు
- హోం మంత్రి మేకతోటి సుచరిత



విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌కు తీర ప్రాంతం ఒక వరమని హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత పేర్కొన్నారు. దీనివల్ల ఆర్థిక ప్రగతి, అభివృద్ధికి చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. బుధవారం ఆంధ్ర ప్రదేశ్ విపత్తు నిర్వహణ కార్యాలయంలో ఎర్లీ వార్నింగ్ డిస్మినేషన్ సిస్టంను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలకు వివిధ నూతన వ్యవస్థలను ఏర్పాటు చేస్తోందన్నారు. ముందస్తు హెచ్చరికల జారీ వ్యవస్థను ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రకృతి విపత్తు కూడా ఉంటుంది కాబట్టి, ముందస్తు హెచ్చరికల జారీ వ్యవస్థను తీసుకు వచ్చామని హోంమంత్రి తెలిపారు. తరువాయి 2లో..

## తీవ్రరూపం దాల్చిన సీఏఏ అల్లర్లు

న్యూఢిల్లీ : సీఏఏపై ఢిల్లీలో అల్లర్లు తీవ్రరూపం దాల్చి మృతుల సంఖ్య బుధవారం 20కి చేరడంతో పాటు క్షతగాత్రుల సంఖ్య 150కి పెరిగింది. అల్లర్లను తక్షణమే నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఢిల్లీ అల్లర్లపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందిస్తూ నగరంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితిని పూర్తిగా సమీక్షించామని, శాంతి.. సామరస్య వాతావరణాన్ని నెలకొల్పేందుకు పోలీసులు, ఇతర ఏజెన్సీలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఢిల్లీ ప్రజలు శాంతి, సోదరభావాలను సంయమనంతో అన్ని సమయాల్లో కొనసాగించాలని అభ్యర్థిస్తూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఢిల్లీలో సత్వరమే శాంతి, సాధారణ పరిస్థితులు పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. కాగా ఈశాన్య ఢిల్లీలో అల్లర్ల వెనుక నజీర్, చెను గ్యాంగ్‌లకు చెందిన 12 మంది ప్రమేయం ఉందని పోలీసులు గుర్తించారు. గత మూడు రోజులుగా దుండగులు 600 రౌండ్ల బుల్లెట్లను కాల్చినట్టు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఢిల్లీలోని ఖజౌరీ ఖాస్‌లో అల్లరి మూకలు ఐబీ సెక్యూరిటీ అసిస్టెంట్ అంకిత్ శర్మను బలితీసుకున్నాయని పోలీసులు తెలిపారు. కాగా ఢిల్లీలో చెలరేగిన హింసను అదుపు చేయడంలో పోలీస్ యంత్రాంగం విఫలమైందని ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది.

### సముద్రపు నీటిని

## డీశాలినేషన్‌కు కసరత్తు

- విశాఖతో ప్రారంభం.. దశలవారీ విస్తరణ
- ఇజ్రాయెల్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం
- చుక్క మంచి నీరు కూడా వృధా చేయొద్దు
- సీఎం జగన్‌మోహన్‌రెడ్డి





అమరావతి: రాష్ట్రంలో నీటి కొరతను ఎదుర్కోవడానికి, సముద్రపు నీటిని డీశాలినేషన్ చేసి వినియోగించడంపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఇజ్రాయెల్ కంపెనీ ఐడీఈ టెక్నాలజీస్ డిప్యూటీ సీఈఓ లీహి టోరెన్‌స్టైన్, ఇతర ప్రతినిధులు సీఎం జగన్‌తో బుధవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ.. మంచి నీటిని ఒక్క బొట్టు కూడా వృథా చేయకూడదని తెలిపారు. అందుకోసమే డీశాలినేషన్ నీటిపై దృష్టిపెట్టామని ఆయన అన్నారు. ఇజ్రాయెల్ మొత్తం డీశాలినేషన్ నీటినే వినియోగిస్తోందని సీఎం గుర్తు చేశారు. పారిశ్రామిక అవసరాలకు డీశాలినేషన్ నీటినే వినియోగించాలన్నారు. అవసరమైన పక్షంలో తాగునీటి అవసరాలకోసం కూడా వినియోగించే పరిస్థితి ఉండాలని ఆయన తెలిపారు. ఆ మేరకు డీశాలినేషన్ ప్లాంట్‌ను అప్‌గ్రేడ్ చేసుకునేట్టు ఉండాలన్నారు. ఎక్కడెక్కడ డీశాలినేషన్ ప్లాంట్లు పెట్టాలి అన్నదానిపై అధ్యయనం చేసి, ఆ మేరకు నివేదికలు ఇవ్వాలని కంపెనీ ప్రతినిధులను సీఎం జగన్ కోరారు.

మొదటగా విశాఖపట్నంతో ప్రారంభించి దశలవారీగా దానిని విస్తరించుకుంటూ వెళ్లాలని సీఎం జగన్ అన్నారు. విశాఖపట్నం, తడ, కృష్ణపట్నం తదితర ప్రాంతాల్లో డీశాలినేషన్ నీటినే వినియోగించేలా చూడాలన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు డీశాలినేషన్ లేదా శుద్ధిచేసిన నీటినే వాడాలని సూచించారు. అలాగే రాష్ట్రంలోని థర్మల్ ప్లాంట్లు కూడా డీశాలినేషన్ నీటిని వినియోగించేలా ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న మురుగునీటి శుద్ధికి అవుతున్న ఖర్చు, టెక్నాలజీ పైన కూడా దృష్టిపెట్టాలన్నారు. డీశాలినేషన్ ప్లాంట్ల సాంకేతికత, నిర్వహణ, ఖర్చులపై సమగ్ర వివరాలను ఇవ్వాలని సీఎం జగన్ ఐడీఈ టెక్నాలజీస్ ప్రతినిధులను కోరారు. విశాఖపట్నం సహా ఆయా ప్రాంతాలను పరిశీలించి ఆ మేరకు నివేదికలు రూపొందించాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. పరిశ్రమలకు ఏ ప్రమాణాలతో నీరు కావాలో నిర్ణయించి ఆ మేరకు డీశాలినేషన్ అవుతున్న ఖర్చు, నిర్వహణ తదితర అంశాలన్నీ నివేదికలో పొందుపరచాలన్నారు.

### నీటి భద్రత ముఖ్యం సీఎం జగన్ ప్రయత్నం హర్షణీయం ఐడీఈ టెక్నాలజీస్

ఇండియా అనేక రకాలుగా నీటి కొరతను ఎదుర్కొంటోందని, నీటి భద్రత అనేది చాలా ముఖ్యమని ఇజ్రాయెల్ ఐడీఈ టెక్నాలజీస్ ప్రతినిధుల బృందం పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో నీటి కొరతను తీర్చడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న తరువాయి 2లో..

## భూ సేకరణ పేదల కోసమే



విజయనగరం : భూ సేకరణ పేదల కోసం మాత్రమేనని.. టీడీపీలా దోచుకోడానికి కాదని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. బాబూ ఎప్పుడూ ప్రగల్బాలు పలకడమేనా.. పనిచేయడం ఏమైనా ఉందా అంటూ టీడీపీ అధినేత చంద్రబాబుపై చురకలంటించారు. బుధవారం ఆయన జిల్లాలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల్లో చైతన్యం ఉంది కాబట్టే చంద్రబాబును చిత్తుగా ఓడించి వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా గెలిపించారని అన్నారు. ల్యాండ్ పూలింగ్‌పై విశాఖ వస్తానని బాబు ప్రకటించిన విషయం గుర్తు చేశారు. చంద్రబాబు, జిల్లాకు వస్తే టీడీపీ నాయకులు ఎలా దోచుకున్నారో ప్రజలు చెబుతారని తెలిపారు. జిల్లాలో బాబు పర్యటన తర్వాత టీడీపీకి ఉన్న కాస్త గౌరవం, విశ్వాసం కూడా పోవడం ఖాయమన్నారు. భూ సేకరణలో ప్రజలు అసంతృప్తిగా ఉంటే వీలైతే ఓ రూపాయి ఎక్కువైనా ఇచ్చి వారిని సంతృప్తి పరచాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఉత్తరాంధ్రలో అభివృద్ధి జరిగిందని, ప్రకృతి కూడా బాగా సహకరించి పంటలు సమృద్ధిగా పండినాయన్నారు. మళ్లీ వైఎస్ జగన్ పాలనలో సకాలంలో వర్షాలు పడి మంచి ఫలసాయం వచ్చిందని అన్నారు. విజయనగరం జిల్లా ప్రజలు చైతన్యవంతులు కాబట్టే వైఎస్సార్‌సీపీకి 9 సీట్లు కట్టబెట్టారని తెలిపారు.

## ఉగాది నాటికి 25 లక్షలమంది పేద కుటుంబాలకు ఇళ్లు

- జిల్లా వ్యాప్తంగా 4 వేల ఎకరాల భూసేకరణ
- '40 ఇయర్స్ ఇండస్ట్రీ.. విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం'
- మంత్రి వెల్లంపల్లి, ఎమ్మెల్యే మల్లాది



విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండుగ రోజు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పేదలందరికీ ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. 25 లక్షల పేద కుటుంబాలకు ఇళ్ల పట్టాల పంపిణీయే లక్ష్యంగా అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. పేదలకు ఇళ్ళ స్థలాల కేటాయింపులపై విజయవాడ మున్సిపల్ కార్యాలయంలో మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇంతియాజ్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి వెల్లంపల్లి మాట్లాడుతూ.. 'జిల్లా వ్యాప్తంగా 4 వేల ఎకరాల భూములు సేకరించాం. విజయవాడలోని పేదలకు రాజధానిలో సెంటు భూమి ఇవ్వాలని నిర్ణయించాం. ఎస్సీల స్థలాలు లాక్కుంటున్నామని చంద్రబాబు అవాకులు చవాకులు పేలుస్తున్నారు. 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకొనే నువ్వు ప్రోత్సహించకపోయినా పర్లేదు. కానీ.. విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం. టీడీపీ నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి. మీ ప్రభుత్వంలో గజం భూమి ఇవ్వలేని మీరు.. మేము సెంటు భూమి ఇస్తే మాపై విమర్శలా..?

జక్కంపూడిలో ఇళ్లు ఇస్తామంటూ తరువాయి 2లో..

## కూకట్‌పల్లి ఐడీఎల్‌లో పేలిన రియాక్టర్




హైదరాబాద్: నగరంలోని కూకట్‌పల్లి ప్రాంతంలో ఉన్న ఐడీఎల్ సంస్థలో పేలుడు సంభవించింది. గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్ కంపెనీలో జరిగిన ఈ ప్రమా దంలో రియాక్టర్ పేలడంతో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తరువాయి 2లో..




## 14 ఏళ్లు సీఎంగా చేసినోడివి ఇంతగా పతనమవుతావని అనుకోలేదు బాబూ

### వైకాపా యంపీ విజయసాయిరెడ్డి



అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబుపై మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఫ్లెక్సీలు కట్టుకోవడంపై అభ్యంతరం తెలిపిన చంద్ర బాబును ట్విటర్ వేదికగా దుయ్యబట్టారు. ఈమేరకు ఆయన బుధవారం ట్వీట్ చేస్తూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఫ్లెక్సీలు కట్టుకోవద్దట. కళ్లలో నిప్పులు పోసుకుంటున్నాడు. నువ్వు నెలనెలా బిచ్చమేస్తేనే ప్రజలు బతుకుతు న్నారనుకుంటున్నావా బాబూ? ఎవడబ్బ సొమ్మని ఫ్లెక్సీలు కడతారని చించుకుంటున్నావు. 14 ఏళ్లు సీఎంగా చేసినోడివి ఇంతగా పతనమవుతావని అనుకోలేదు అని మండిపడ్డారు. మరో ట్వీట్‌లో.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాలుగు నెలల్లోనే రివర్స్ టెండర్ విధానంలో రూ.2000 కోట్ల ప్రజా ధనాన్ని ఆదా చేశారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బాబు అధికారంలో ఉంటే 15% ఎక్సెస్‌లు, నామినేషన్లతో పనులు కట్టబెట్టి రూ.15 వేల కోట్లు దోచుకునేవాడని విమర్శించారు. పరిపాలన అంటే లూటీ చేయడమే అతని ఫిలాసఫీ అని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ఎవరేంటి అనేది ప్రజలకు తెలిసిపోయిందని ఆయన పేర్కొన్నారు.

# స్మారక బహుమతికి నిధులు బహూకరణ



వీసీ ప్రసాద రెడ్డికి డి.డిని అందిస్తున్న ఆచార్య ఎం.ఇందిరాదేవి, విద్యావతి

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వ విద్యాలయం భౌతిక శాస్త్రంలో అమర్ ప్రసాద్ స్మారక బహుమతిని ఏర్పాటు చేయాలని కోరుతూ పూర్వ విద్యార్థులు నిధులను అందజేశారు. బుధవారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని ఏయూ భౌతిక శాస్త్రం (1977-79) బ్యాచ్, టెక్ ఫిజిక్స్ (1977-80) సంవ త్సరాల పూర్వ విద్యార్థు లంతా కలసి రూ 3 లక్షలు డి.డిని అంద జేశారు.

ప్రథమ, ద్వితీయ సంవత్స రాలలో ప్రథము లుగా నిలచిన విద్యార్థుల కు అమర్ ప్రసాద్ స్మారక బహుమతిని అందించా లని కోరారు. కార్య క్రమంలో ఆచార్య ఎం.ఇందిరాదేవి, డి.విద్యా వతి పాల్గొన్నారు.

## ప్రపంచీకరణ నేపథ్యంలో

# ఉపాధి అవకాశాలు విస్తృతం

### న్యాయ మంత్రిత్వ శాఖ డిప్యూటీ లీగల్ అడ్వయిజర్ రామజోగారావు




ఏయూ : ప్రపంచీకరణ నేపథ్యంలో న్యాయ విద్యార్థులకు విభిన్న రంగాలలో ఉపాధి అవకాశాలు విస్తృతం అవుతున్నాయని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ డిప్యూటీ లీగల్ అడ్వయిజర్ కాశీభట్ల రామ జోగారావు అన్నారు. న్యాయ కళాశాల విద్యార్థులకు నిర్వహించే 45 రోజుల సాఫ్ట్‌స్కిల్స్, ఆంగ్ల భాష నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారం భించారు. అనం తరం న్యాయ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. శాస్త్ర విజ్ఞానంతో ఎంతో లబ్ధి పొందు తున్నారని, అదే సమయంలో ఆంగ్ల భాషపై పట్టు సాధించడం ఎంతో అవసర మన్నారు. వ్రాత నైపుణ్యం మంరింత మెరుగుపరచు కోవడం అవసరమన్నారు.

కార్యక్రమంలో ప్రిన్సి పాల్ ఆచార్య ఎస్.సుమిత్ర, ప్లేస్‌మెంట్ అధికారి ఆచార్య సీతామాణిక్యం, ఏయూ సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు డాక్టర్ చల్లా క్రిష్ణవీర్ అభిషేక్, ఆచార్య విజయలక్ష్మి తదితరులు ప్రసంగించారు.

## ఫార్మా పరిశ్రమలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము




అచ్యుతాపురం : ఫార్మా పరిశ్రమలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కార్మికులతో కలిసి ఫార్మా కార్మికుల సమస్యలపై ఫార్మా పరిశ్రమల వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఫార్మా కార్మికులకు కనీసవేతనాలు అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పరిశ్రమలలో స్థానికులకు 75% ఉపాధి కల్పించాలన్నారు. పైడిబీమవరం ఆరబిందో పరిశ్రమలో కార్మికులపై నిర్బంధాన్ని ఆపాలన్నారు. యజమాన్యాలు కార్మికులపై ఇష్టానుసారం వ్యవహరించడం అన్యాయమన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేదంటె భవిష్యత్ లో ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ నిరసనలో వాసు, అప్పలనాయుడు, రాము, శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శన



భీమునిపట్నం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా బి ఎస్ సి విద్యార్థుల తో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా విద్యార్థులు ఫిజిక్స్ కెమిస్ట్రీ మరియు జువాలజీ కి సంబంధించిన వివిధ ప్రాజెక్టు లను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనం కళాశాల ప్రిన్సిపాల్ గ్లోరీ దయా కుమారి మరియు ఉపాధ్యాయులు సందర్శించారు.

## 28లోగా కేవైసీ పత్రాలు సమర్పించాలి లేదా ఖాతాల నిలిపివేత

ముంబై : తమ ఖాతాదారులు ఈనెల 28లోగా తగిన కేవైసీ పత్రాలు సమర్పించని పక్షంలో వారి ఖాతాలను నిలిపివేస్తామని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్‌బీఐ స్పష్టం చేసింది. అసంపూర్తి కేవైసీ పత్రాలను అందించిన వారు తక్షణమే తగిన పత్రాలతో సంప్రదించాలని, భవిష్యత్‌లో బ్యాంకింగ్ లావాదేవీల్లో అసౌకర్యాన్ని నివారించాలని ఎస్‌బీఐ తన ఖాతాదారులకు జారీ చేసిన బహిరంగ నోటీసులో పేర్కొంది. ఇటీవల బ్యాంకులు పలుమార్లు రికార్డులను అప్‌డేట్ చేస్తూ కేవైసీ పత్రాలను అడుగుతున్నాయి. కేవైసీ అసంపూర్తిగా ఉన్న ఖాతాదారులను అప్రమత్తం చేస్తూ ఎస్‌బీఐ తరచూ టెక్స్ట్ మెసేజ్‌లు, ఈమెయిల్స్ పంపుతోంది. ఎస్‌బీఐ ఖాతాదారులు ఎవరికైనా అలాంటి మెసేజ్‌లు వస్తే నిర్లక్ష్యం చేయకుండా తగిన సమాచారం అందించడం మేలని తగినంత సమయం ఉన్నందున తగిన కేవైసీ పత్రాలను బ్యాంకులో సమర్పించవచ్చని బ్యాంకింగ్ నిపుణులు సూచిస్తున్నారు. ఖాతాదారులు తమ సమీప బ్రాంచ్‌ను సంప్రదించి ఎలాంటి చిరునామా, గుర్తింపు కార్డులను అందించి తమ కేవైసీ పత్రాలను అప్‌డేట్ చేసుకోవచ్చు.

## ఢిల్లీ అల్లర్లు

# కేంద్రానికి కేజ్రీవాల్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ: ఈశాన్య ఢిల్లీ ప్రాంతాల్లో చెలరేగిన హింసతో భయం గుప్పిట్లో బతుకున్న దేశ రాజధాని ప్రజల్లో ధైర్యం నింపాలని ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అన్నారు. అల్లర్లను అదుపు చేసేందుకు ఢిల్లీ పోలీసుల బలం సరిపోవడం లేదని, వెంటనే ఆర్మీని రంగంలోకి దింపాలని ఆయన హోంశాఖ మంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన లేఖ రాశారు. బుధవారం ఢిల్లీ తూర్పు ప్రాంతంలో కూడా ఘర్షణలు తలెత్తాయి.

ఇక ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో కేంద్ర మంత్రివర్గం సమావేశం కొనసాగుతోంది. ఢిల్లీలో నెలకొన్న పరిస్థితులపై మంత్రివర్గంలో చర్చిస్తున్నట్లు సమాచారం. అల్లర్లను అదుపు చేసే బాధ్యతను జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌కు కేంద్రం అప్పగించినట్టు తెలిసింది. కాగా, గత మూడు రోజులుగా కొనసాగుతున్న పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అనుకూల, వ్యతిరేక వర్గాల ఘర్షణల్లో ఇప్పటి వరకు 20 మంది మృతి చెందగా.. 200 మందికి పైగా గాయపడ్డారు. కాగా, ఢిల్లీ అల్లర్లను ఆపేందుకు గట్టి చర్యలు తీసుకోవాలంటూ జామియా మిలియా విద్యార్థులు కొందరు సీఎం కేజ్రీవాల్ ఇంటిముందు ధర్నాకు దిగారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలాఉండగా..

ఢిల్లీ పోలీసుల పనితీరుపై విమర్శలు వస్తున్నాయి. ఆందోళనలు జరుగుతున్న ప్రాంతంలో ఒక్క పోలీసు కూడా కనిపించలేదని, ఆందోళనకారులు సాధారణ ప్రజలను బెదిరిస్తూ.. దుకాణాలను ధ్వంసం చేసుకుంటూ వెళ్లిపోయారని కొందరు వాపోయారు.

మొదటి పేజీ తరువాయి

## సముద్రపు నీటిని డీశాలినేషన్‌కు కసరత్తు

ప్రయత్నం హర్షణీయమన్నారు. ఇజ్రాయెల్, భారత్ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపారు. 1964 లో తొలిసారిగా కమర్షియల్ డీశాలినేషన్ ప్లాంటును ఇజ్రాయెల్‌లో పెట్టామని పేర్కొన్నారు. ఐడీఈ టెక్నాలజీస్ ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలు సాగిస్తోందని గుర్తు చేశారు. నాలుగు దశాబ్దాలుగా 40 దేశాల్లో 400కు పైగా ఈ ప్లాంట్లను నిర్వహిస్తున్నామని ప్రతినిధుల బృందం తెలిపింది.

భారత్‌తోపాటు చైనా, అమెరికా, ఆస్ట్రేలియా దేశాల్లో తమ కంపెనీ కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో 25 ఏళ్లుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. డీశాలినేషన్ ప్లాంట్ల వల్ల పారిశ్రామికాభివృద్ధి జరుగుతుందని.. ఉద్యోగాలు వచ్చి ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. సముద్రపునీటిని డీశాలినేషన్ చేయడంతో పాటు కలుషిత నీటిని కూడా శుద్ధిచేయడంలో అత్యుత్తమ సాంకేతిక విధానాలను అవలంభిస్తున్నామని ఐడీఈ టెక్నాలజీస్ బృందం తెలిపింది. ఎస్సార్, రిలయన్స్ కంపెనీల్లో ఇండస్ట్రియల్ మురుగు నీటి శుద్ధికేంద్రాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. శుద్ధిచేసిన మురుగు నీటిని పరిశ్రమలు వినియోగించుకుంటున్నాయిని వారు తెలిపారు.

## ఏపీకి తీర ప్రాంతం ఓ వరం

ఏదైనా విపత్తు సంభవించే ప్రమాదం ఉన్నప్పుడు ముందస్తుగా అప్రమత్తం చేస్తే ప్రజల ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా చూడవచ్చన్నారు. విపత్తు ముందుగా తెలుసుకునే రాష్ట్రంగా ఏపీ... దేశంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. తుఫానులు, వరదలు, భూకంపం, ఉప్పెనలు, సునామీలు, భారీ అగ్నిప్రమాదాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు, నష్టాల తీవ్రతను తగ్గించేందుకు ఈ ముందస్తు హెచ్చరికలు చాలా ఉపయోగపడతాయని హోంమంత్రి సుచరిత పేర్కొన్నారు.

## ఉగాది నాటికి 25 లక్షలమంది పేద కుటుంబాలకు ఇళ్లు

విజయవాడలోని పేదల వద్ద టీడీపీ నేతలు అడ్డంగా దోచుకున్నారు. 5 వేల ఇళ్లుంటే 9 వేలకు పైగా ఇళ్లంటూ స్లిప్పులిచ్చి మోసం చేయడానికి సిగ్గులేదా..? పేదల రక్తంతో ఇల్లు కట్టి వారిని మోసం చేసిన చరిత్ర చంద్రబాబుది. మా ప్రభుత్వంలో పేదలకు ఇల్లిస్తే విమర్శలు చేస్తారా..? ఇళ్ల కోసం గత ప్రభుత్వానికి డబ్బులు కట్టిన వారికి మేం అన్యాయం చేయం. వారికి కూడా అన్ని విధాలుగా న్యాయం చేస్తాం. ఉగాది నాటికి 25 లక్షల మంది పేదలకు ఇల్లు ఇవ్వాలని జగన్ సంకల్పించారు. ప్రతిపక్షం ఎన్ని కుయుక్తులు పన్నినా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని' మంత్రి పేర్కొన్నారు.

ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ.. వైఎస్ హయాంలో జక్కంపూడిలో 17వేల ఇళుఇస్తే జగన్ సీఎం అయ్యాక విజయవాడలో 80 వేల మందికి ఇళ్లు ఇవ్వడం శుభపరిణామం. టీడీపీ నేతలు విమర్శలు చేస్తుంటే మేము సహించం. పేదలకు ఇళ్లిస్తున్న ఘనత జగన్‌దే. ఓట్ల కోసమే గత ప్రభుత్వం ఇళ్ల పేరుతో నాటకాలాడి దోచుకుంది. మా ప్రభుత్వంలో వారికి న్యాయం చేస్తాం. అర్హులైన ప్రతిఒక్కరికి ఇళ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## కూకట్‌పల్లి ఐడీఎల్‌లో పేలిన రియాక్టర్

మృతి చెందిన కార్మికుడు శర్మగా గుర్తించారు. గాయపడ్డ వారిని ఎర్రగడ్డ ఈఎస్ఐ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాద కారణాలపై దర్యాప్తు జరుపుతున్నారు.

# ఆదిత్యకు ఓవర్ ఆల్ ఛాంపియన్‌షిప్




విశాఖపట్నం : శ్రీకాకుళం గాయత్రీ డిగ్రీ అండ్ పిజి కళాశాల (గురజాడ ఎడ్యుకేషనల్ సొసైటీ) జాతీయస్థాయి మేనేజ్‌మెంట్ ఈవెంట్ (ప్రస్థానం 2020)ను, కళాశాల ఛైర్మన్ స్వామినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించగా, గోపాలపట్నం ఆదిత్య డిగ్రీ కళాశాల బిబిఎ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అనేక బహుమతులు అందుకున్నారు. ఈ పోటీలకు 19 కళాశాలల నుండి సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొనగా, గోపాలపట్నం బిబిఎ విద్యార్థులు అందరినీ ఆశ్చర్యపరిచే రీతిలో ముందుకు రాణించి, ఫైనాన్స్ హెచ్.ఆర్.మార్కెంటింగ్, యువ వ్యాపారవేత్త వంటి పలు విభాగాలలో రూ.8,000లు నగదు బహుమతిని మరియు అత్యధిక ప్రథమ బహుమతులు గెలుచుకోవడమే గాక ప్రతిష్టాత్మకమైన గాయత్రీ కళాశాలల ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ బహుమతులను అంబేద్కర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సిలర్ డా.కూన రామ్‌జి, రిజిస్ట్రార్ డా.రఘుబాబు చేతుల మీదుగా అందుకున్నారు.

ఈ బహుమతులను సాధించిన బిబిఎ విద్యార్థులను ఆదిత్య కళాశాల సెక్రటరీ ఎన్.కె.దీపక్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా.బి.ఇ.వి. ఎల్.నాయుడు, ప్రిన్సిపాల్ కె.మురళీ మోహన్ రావు అభినందిస్తూ గతంలో పలుమార్లు బహుమతులు గెలిచినప్పటికీ ఈ ట్రోఫీని సాధించడం హర్షించదగ్గ విషయమని, రానున్న విద్యార్థులకు మీరు స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ డి.వి.వి.ఫణికుమార్, మేనేజ్‌మెంట్ అధ్యాపకులు ఎస్.జయలక్ష్మి, ఎం.ధనుంజయరావు, బి.కనకమహాలక్ష్మి, విద్యార్థులను ప్రశంసించారు.

# అత్యంత వైభవంగా అన్నవరం దేవస్థానం ఛైర్మన్ ఐ.వి.రోహిత్ వివాహం





అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త ఐ.వి.రోహిత్, డా.నిఖిత ల వివాహ వేడుక కరీంనగర్ వి.కన్వెన్షన్ నందు అతిరథ మహారథుల నడుమ బుధవారం ఉదయం 10-25 ని.లకు అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గం శాసన సభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్,మాజీ మంత్రి కాపు నాడు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం, అన్నవరం దేవస్థానం ఈవో వి.త్రినాధరావు,దేవస్థానం అధికారులు, సిబ్బంది, పురోహితులు, వేద పండితులు మరియు స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఈ నెల 28న కమ్యూనికేషన్ స్కిల్స్‌లో

# శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ టెస్ట్

భీమునిపట్నం : రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా మున్సిపల్ ఉపాధ్యాయులకు ఈ నెల మూడో తేదీ నుంచి 25 వ తేదీ వరకు ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ ఇంగ్లీష్ ట్రైనింగ్ క్లాసులు జరుగాయని భీమిలి అర్బన్ పాఠశాలాల సమన్వయకర్త సంఘం దొరబాబు తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమానికి ఆయన ఇన్చార్జిగా వ్యవహరించి మొత్తం 24 పాఠశాల నుండి ఉన్నత పాఠశాలలో మినహాయించి రెండు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 18 ప్రాథమిక పాఠశాల నుండి ఉపాధ్యాయులు శిక్షణకి హాజరయ్యారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ వారిచే శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్ ఎ.రామకృష్ణ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారని దొరబాబు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మనం తెలుసు తెలియకో ఆగ్లం మాట్లా డుతూ ఉంటామని కానీ వాటిని ఒక వాక్య రూపములో సరైన క్రమపద్ధతిలో పెట్టి ఎలా మాట్లాడాలో తరగతి గదిలో ఎలా నేర్చు కోవాలో విద్యార్థులకు బయట వ్యక్తులకు ఎలా కమ్యూనికేట్ చేయాలో హెల్పింగ్ వెబ్స్, టెన్స్, మొదలైన అంశాల్లో తర్ఫీదు ఇచ్చి వాటిని నిత్యజీవితంలో ఎలా వినియోగించాలో ఆంగ్లం లో శిక్షణ ఇచ్చారని తెలియజేశారు.

రిసోర్స్ పర్సన్ రామకృష్ణ మాట్లాడుతూ మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులకు ఆంగ్లంలో మాట్లాడే విధంగా శిక్షణ ఇవ్వడం నా అదృష్టమని తెలిపారు. ఆంగ్లంలో మాట్లాడటం పెద్ద కష్టం కాదని కొన్ని వ్యాకరణ నియమాలతో పాటు కాస్త సమయం కేటాయించి శ్రద్ధ పెడితే చాలు అని తెలియజేశారు. ఈనెల 28న జరిగే ఆన్లైన్ టెస్ట్ లో పాస్ అయిన వారికి గ్రేడ్ల వారీగా సర్టిఫికెట్ అందిస్తామని పాఠశాల సమన్వయకర్త దొరబాబు తెలిపారు.

# విద్యుత్ పాలసీ పెట్టుబడులే లక్ష్యం

- విద్యుత్ ఉత్పత్తి, అమ్మకంపై అధికారులతో సమీక్ష
- 10వేల మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు
- వ్యవసాయానికి 9 గంటలపాటు నిరంతర విద్యుత్
- ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

అమరావతి: విద్యుత్ రంగంలో పెట్టుబడులు, మరిన్ని ఉద్యోగాల కల్పనే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, ఆ విద్యుత్‌ను బయట అమ్మకోవాలనుకునే కంపెనీలకు, సంస్థలకు అనుకూలంగా పాలసీ తీసుకువస్తున్నామని ఆయన తెలిపారు. విద్యుత్‌రంగంపై బుధవారం సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. ఎనర్జీ ఎక్స్‌పోర్ట్ పాలసీ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్లాంట్లు పెట్టాలనుకునేవారికి సానుకూల వాతావరణం కల్పించేలా ఎనర్జీ ఎక్స్‌పోర్ట్ పాలసీ ఉండాలని అధికారులకు సూచించారు. లీజు ప్రాతిపదికన పరిశ్రమలకు భూములిచ్చే ప్రతిపాదనపై ఆయన చర్చించారు. దీనివల్ల భూములిచ్చేవారికి మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

ప్రతి ఏటా రైతులకు ఆదాయం వస్తుందని, భూమిపై హక్కులు ఎప్పటికీ వారికే ఉంటాయని సీఎం జగన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరో వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనకు ఎన్టీపీసీ ముందుకు వస్తుందని అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకువచ్చారు.

వారికి అవసరమైన భూమిని ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. 10వేల మెగావాట్ల సోలార్ ప్లాంట్ నిర్మాణంపై కూడా ఈ సమావేశంలో అధికారులతో సీఎం జగన్ చర్చించారు. వీలైనంత త్వరగా సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

వ్యవసాయానికి 9 గంటలపాటు నిరంతర విద్యుత్ కోసం ఫీడర్ల ఆటోమేషన్ ఏర్పాటు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

వచ్చే రెండేళ్లలోగా ఆటోమేషన్ పూర్తి చేయాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు.

# పేదల గుడిసెలు కాల్చివేయడం దుర్మార్గం

## అక్రమ అరెస్టులకు సిపిఎం ఖండన



పెందుర్తి: మండలంలో పేదప్రజలు ప్రభుత్వ భూముల్లో వేసుకున్న పాకలను బుధవారం ఉదయం వందలాది మంది పోలీసుల బలగంతో అధికారులు వెళ్ళి గుడిసెలు కాల్చివేయడం దుర్మార్గమని సిపిఎం కార్యదర్శి బి. గంగారావు ఆవేదన వ్యక్తం చేశారు. గుడిసెల్లో ఉన్న వారిని అక్రమంగా అరెస్టులు చేసి నిర్భందించడాన్ని ఖండిస్తూ ఎమ్మార్వో కార్యాలయం వద్ద శాంతియుతంగా ధర్నా చేస్తున్న పేదలను, సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టులు చేసి జైలుకు పంపడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) గ్రేటర్ విశాఖ నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. అరెస్టులు చేసిన వారిని బేషరత్‌గా విడుదల చేయాలని అర్హులందరికీ అదే స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టులు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని లేని పక్షంలో నగరవ్యాపితంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# వేమారెడ్డికి గీతం పిహెచ్‌డి అవార్డు



సాగర్‌నగర్: ఊపిరి తిత్తుల, రొమ్ము సంబంధ, చర్మ సంబంధ కేన్సర్ చికిత్సకు ఉపయోగపడే విధంగా నానో పాస్ఫోరస్‌పై జరిపిన పరిశోధనలకుగాను బి.వేమారెడ్డికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పిహెచ్‌డి అవార్డును ప్రకటించింది. గీతం రసాయనిక శాస్త్ర విభాగం నానోటెక్నాలజీ నిపుణులు ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు తన పరిశోధనలు జరిపారు. తాను కనుగొన్న నూతన పదార్ధ విజ్ఞానంతో ఫోటో డైనిమిక్ థెరిఫీ విధానంలో కేన్సర్‌కు చికిత్స అందించవచ్చునని డాక్టర్ బి.వేమారెడ్డి తెలిపారు.

### పర్సన్ ఇన్‌ఛార్జి హెూదాలో జివిఎంసి కమిషనర్ నిర్వహించిన

# జిల్లా గ్రంధాలయ సంస్ధ వివిధ కమిటీల సమావేశం



విశాఖ సిటీ: జిల్లా గ్రంధాలయ సంస్ధ వివిధ కమిటీల సమావేశములను జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన పెర్సన్ ఇన్‌ఛార్జి హెూదాలో తనఛాంబర్‌లో సంస్ధ కమిటీ సభ్యులతో కలసి నిర్వహించారు. సదరు కమిటీల సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకుంటూ సమావేశంలో ప్రవేశపెట్టిన అంశములలో ఒకటైన వివిధ గ్రంధాలయ సంస్ధలకు పంపిణీ చేయవలసిన స్టేషనరీ ఫర్నిచర్ మొదలగునవి లోకల్ కోటేషన్స్ తీసుకొని, గవర్నమెంట్ ఈ - మార్కెటింగ్ రేట్లతో సరిపోల్చి, ఏవి తక్కువైతే, ఆ రేట్లతో కొనుగోలు చేయవలసినదిగా సూచించారు. పుస్తకముల కొనుగోలు విషయమై, చర్చిస్తూ, సమాజానికి ఉపయోగపడే ముఖ్యంగా, విద్యార్ధులకు, మహిళలకు, బాలలకు పోటీ పరీక్షార్ధులకు కావలసిన పుస్తకములు కొనుగోలు చేయవలసినదిగా సూచించారు. అనకాపల్లి లో గల గ్రంధాలయం నడుపుచున్న బిల్డింగునకు 10% అద్దె పెంపు చేయవలసినదిగా, జిల్ల గ్రంధాలయ సంస్ధ కార్యదర్శి వారికి తెలిపారు. వివిధ సంస్ధలు/ కార్యాలయాలు నుండి, గ్రంధాలయ సంస్ధ కు రావలసిన సెస్సు బకాయిలు వసూలుకు గాను తగు చర్యలు చేపట్టాలని, పెర్సన్ ఇన్‌ఛార్జి ద్వారా లేఖను తయారు చేసి, అన్ని శాఖలకు సెస్సు బకాయిలు వసూలు కొరకు పంపాలని ఆదేశించారు. జిల్లాలో గల గ్రంధాలయ సంస్ధలు నిర్వహణ కొరకు, 2019-20 సవరించిన బడ్జెటు రాబడి 14.15 కోట్లు వ్యయం 9.22 కోట్లు అలాగే 2020-21 సంవత్సరమునకు అంచనా బడ్జెటు రాబడి 20.60 కోట్లు వ్యయం 15.60 ను కమిటీ ఏకగ్రీవంగా ఆమెదించారు.

ఈ సమావేశంలో ఇతర అధికారిక సభ్యులైన జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా ఆడిట్ ఆధికారి (లోకల్ ఫండ్), ప్రాజెక్టు ఆపీసరు, శిక్షాభియాన్, జిల్లా పౌరసంబంధాలశాఖ అధికారి, జిల్లా వయోజన విద్యా పథక సంచాలకులు, పుస్తక ఎంపిక కమిటీ సభ్యులు అయిన డా.ఎ.సీతారత్నం, తెలుగు ఉపన్యాసకులు ఎవిఎన్ కాలేజి, డా.బి.శైలజా కుమారి (అర్ధశాస్త్రం) ఎ.వి.ఎన్ కాలేజి, ఎమ్.స్వరాజ్యలక్ష్మి, లైబ్రేరియన్, ఎవిఎన్ కాలేజి, ఎన్.రాధిక, కార్యదర్శి మరియు మెంబరు కన్వీనర్, జిల్లా గ్రంధాలయ సంస్ధ ఇంకనూ ఇతర గ్రంధాలయ సంస్ధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పైపులైన్ లీకేజీ



గొలుగొండ: మండలంలో జోగంపేట వద్ద 14 పంచాయతీలకు తాగునీరు వెళ్లే పైపులైన్ లీక్ కావడంతో తాగునీరు వృధాగా పోతుంది. లింగంపేట గ్రామం నుంచి 14 పంచాయతీలకు సరఫరా జరిగే తాగునీరు పథకం తరచూ మరమ్మతులకు గురవుతుంది. ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతం వద్ద లీకేజీలు ఎక్కువగా ఏర్పడుతున్నాయి. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తగు చర్యలు తీసుకొని ఈ తాగునీటి పథకంపై కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ప్రజలకు ఉపయోగపడాల్సిన తాగునీరు వృధా కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# గీతం అడ్మిషన్ల సమాచారం

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్‌లో 21 బి.టెక్ కోర్సులకు, 13ఎమ్.టెక్ కోర్సులకు, బి.ఫార్మశి, ఎమ్.ఫార్మశి కోర్సులకు, రెండేళ్ల ఎమ్.ఆర్క్ కోర్సుకు గ్యాట్-2020 ప్రవేశ పరీక్షను దేశంలోని 50 పట్టణాలలో ఆన్‌లైన్ విధానంలో ఏప్రియల్ 11వ తేది నుంచి 21వ తేది వరకు నిర్వహిస్తోంది. గీతం ప్రవేశ పరీక్ష గ్యాట్ -2020 కు ధరఖాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్ శాఖలలో లభిస్తాయి. అలాగే ఆన్‌లైన్‌లో www.gitam.edu ద్వారా కూడా ఈ ధరాఖాస్తులను మార్చి 30వ తేది వరకు స్వీకరిస్తారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహిస్తున్న ఎంబిఎ, బిబిఎ, బికామ్, ఇంటిగ్రేటెడ్ ఎంబిఎ కోర్సులలో 2020 విద్యాసంవత్సరం ప్రవేశాలకు ఫిబ్రవరి 29వ తేదీన ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ కోర్సులలో ప్రవేశానికి సంభందించి అర్హతలు, ఫీజల వివరాలు, ఆన్‌లైన్ ధరకాస్తులకు వెబ్ సైట్ www.gim.gitam.edu ను పరిశీలించవచ్చు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర్వహిస్తున్న బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులలో ప్రవేశానికి మే 4వ తేదీన గీతం సైన్స్ అడ్మిషన్ టెస్ట్ (జి శాట్-2020) ను నిర్వహిస్తున్నారు. ఈ కోర్సులకు సంబంధించిన పూర్తి సమాచారం, ప్రవేశ ధరఖాస్తుల కోసం గీతం వెబ్‌సైట్ www.gitam.edu ను పరిశీలించవచ్చు. పూర్తి చేసిన ధరఖాస్తులను ఏప్రిల్ 25వ తేదీలోగా అందజేయాల్సిఉంటుంది.

గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా ఆంగ్ల భాషా, సాహిత్యాలపై ఎమ్.ఎ. ఇంగ్లీష్ పీజీ కోర్సును నిర్వహిస్తున్నారు. ఎమ్.ఎ.ఇంగ్లీష్ కోర్సుతో పాటు ప్రొఫెషనల్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్ ప్రోగ్రామ్, విదేశీ భాషలలో సైతం సర్టిఫికేట్ కోర్సులను స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా నిర్వహిసున్నారు. ఈ కోర్సులలో ప్రవేశం పొందడానికి ఆసక్తిగల విద్యార్ధులు గీతం విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్‌ను సంప్రదించవచ్చు. అదనపు సమాచారం కోసం అడ్మిషన్ల డైరక్టర్‌ను 9705748318, 7207361878 నంబర్లలలో సంప్రదించవచ్చు.

గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్ధులకు ఐదేళ్ల బిబిఎ, ఎల్ఎల్‌బి మరియు బిఎ, ఎల్ఎల్‌బి కోర్సులలో 2020 సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నారు. అలాగే డిగ్రీ పూర్తి చేసిన విద్యార్ధులకు మూడేళ్ల ఎల్ఎల్‌బి కోర్సులో ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో జరిగే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2020) లో ర్యాంకు ఆధారంగా ఈ ప్రవేశాలు ఉంటాయి.

# 28న హిందీ అవగాహన సదస్సు

నర్సీపట్నం: ఈ నెల 28న రాష్ట్ర భాషా ప్రచార సమితి, వార్ధా వారి ఆధ్వర్యంలో హిందీ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ స్టేట్ హిందీ ప్రచార కేంద్ర వ్యవస్థాపకుడు కోట ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల శ్రీ సిద్ధార్ధ హిందీ విద్యాలయం ఈ సదస్సు నిర్వహిస్తామన్నారు. ఈ సదస్సుకు జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి, ఎపిసి, ఎస్‌ఎ బి.మల్లిఖార్జునరెడ్డి హాజరవుతారన్నారు. కావున నర్సీపట్నం నియోజకవర్గంలోని అన్ని మేనేజ్‌మెంట్‌లలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, హిందీ ఉపాధ్యాయులు, విద్యార్ధులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. మరెన్ని వివరాలకు 9381150789 సంప్రదించాలని సూచించారు.

# మాజీ మంత్రి అయ్యన్న ఇంట పెళ్లి వేడుకలు ప్రారంభం



నర్సీపట్నం: మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంట పెళ్లి సందడి వేడుకలు ప్రారంభమయ్యాయి. అయ్యన్నపాత్రుడు చిన్న కుమారుడైన చింతకాయల రాజేష్‌కు విజయనగరం జిల్లాకు చెందిన దివ్యశ్రీతో ఈ నెల 28నఉదయం 10 గంటల సమయంలో విశాఖపట్నంలో వివాహం జరగనుంది. దీనిలో భాగంగా బుధవారం పెళ్లి కొడుకును చేసే కార్యక్రమాన్ని సందడిగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న సతీమణి పద్మావతి, పెద్ద కుమారుడు విజయ్, కోడలు సువర్ణ, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సీపట్నం డివిజన్‌లో 20 రైతు భరోసా కేంద్రాలు మంజూరు

### హౌసింగ్ డిఇ శ్రీనివాస్

నాతవరం: నర్సీపట్నం డివిజన్‌లో 20 రైతు భరోసా కేంద్రాలు మంజూరయ్యాయని హౌసింగ్ డిఈ ఎస్‌విఎస్.శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం నాతవరం రైతు భరోసా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ నర్సీపట్నం డివిజన్‌లో 20 రైతు భరోసా కేంద్రాలు మంజూరయ్యాయని తెలిపారు. నాతవరం మండలం సంబంధించి నాతవరం, పీకే గూడెం, మన్యపురట్ల, గన్నవరం, చెర్లోపాలెం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రం మంజూరయ్యాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు కరక అప్పలరాజు, హౌసింగ్ ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై మహిళలకు చైతన్య పరచాలి

**బాల్య వివాహాలను అడ్డుకుని, బాలల అక్రమ రవాణా, బాలలపై వేధింపులను నిర్మూలించాలి**

**అంగన్వాడీ కార్యకర్తలను సమన్వయ పరుస్తూ సచివాలయం మహిళా పోలీసులకు అవగాహన తరగతులు నిర్వహించాలి**

**ఐ.సి.డి.ఎస్. అర్బన్ - 1 సి.డి.పి.ఓ. ఎస్ .పద్మావతి**



కంచరపాలెం: మహిళా చట్టాలపై మహిళలకు చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైన వుందని అర్బన్ - 1 సి.డి.పి.ఓ ఎస్ .పద్మవతి పెర్కొన్నారు. ఈమేరకు ఐ .సి.డి.ఎస్ అర్బన్ - 1 ఆధ్వర్యంలో జీవీఎంసీ 40 వ వార్డు నరేంద్రనగర్ అంబెద్కర్ భవన్ లో బుదవారం ఉదయం వైఎస్సార్ .కిశోరీ వికాస్ పేస్ - 3 శిక్షణా తరగతుల్లో బాగంగా సచివాలయం మహిళా పోలీసు లకు నిర్వహించిన అవగహన కార్యక్రమంలో పాల్గున్న ఆమే ఈసందర్బంగా మాట్లడుతూ బాల్య వివాహాలను అడ్డుకోవాలని అలాగే బాలల అక్రమ రవాణా,బాలలపై వేధింపులను నిర్మొలించాలని అన్నారు. అదేవిదంగా రక్త హీనత తో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి పౌష్టిక ఆహారం తీసుకునే విదంగా అవగహన కల్పించాలన్నారు . ఋతుక్రమ సమయంలో వ్యక్తిగత శుభ్రతపై బాలికలకు అవగహన తరగతులు నిర్వహించాలని వివరించారు. కొంతమంది మహిళలు గర్భం దాల్చి నప్పుడు వైద్యులను సంప్రదించి పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని తెలుసుకొని అబార్షణలు చేయుంచుకుంటున్నారని అలా చేయడం చట్ట రీత్యా నేరమని అటువంటి వారిని గుర్తిస్తే ఐ .సి.డి.ఎస్ అదికారులకు గాని లేక చైల్డ్ లైన్ ప్రతినిధిలకు కాని సమాచారంఅందించాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలను సమన్వయ పరుస్తూ సచివాలయం మహిళా పోలీసు లు అవగహన తరగతులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మురికి వాడల్లో నివసిస్తున్న ప్రాంతాలు ప్రభుత్వ మరియు ప్రయివేట్ స్కూల్ లు , కళాశాలల్లో విద్యార్థులకు మహిళా చట్టాలపై పూర్తి స్థాయి అవగహన కల్పించాలని తెలిపారు . కార్యక్రమంలో పాల్గున్న దిశ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ .ఐ గౌరీ మాట్లడుతూ చిన్నారుల భద్రత, మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దిశ చట్టం అమలులో భాగంగా మహిళలపై అత్యాచార ఘటనలు జరిగినప్పుడు అతి తక్కువ సమయంలో విచారణ పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త దిశ అప్లికేషన్ తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఈ అప్లికేషన్ ద్వారా నేరానికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసిన తర్వాత కేవలం ఏడు రోజుల్లోనే విచారణ పూర్తి చేసి వారికి శిక్ష పడేలా చేయడమే దీని ఉద్దేశమని అన్నారు . దిశ చట్టం కింద నమోదైన కేసులను డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షిస్తారని అన్నారు. శిక్షణ తరగతుల్లో బాగంగా దిశ యాప్ ను ఏవిధగా డౌన్ లోడ్ చేసుకోవాలి అన్నవిషయమై ఆమే తర్ఫీదునిచ్చారు .మహిళలు తప్పగా వారి సెల్ ఫోన్ లలో దిశ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని ఈసందర్బంగా ఆమే కోరారు .కార్యక్రమంలో చైల్డ్ లైన్ అదికారి డేవిడ్, క్వీన్స్ ఎన్ .ఆర్ .ఐ వైద్యులు డాక్టర్ నవ్య, చినబాబు, ఐ .సి.బి.ఎస్ సిబ్బంది మమత , ఐ .సి.డి.ఎస్ అర్బన్ - 1 సూపర్ వైజర్ లు మానస , శ్రవంతి , రాజేశ్వరి, వరలక్ష్మి, సచివాలయం మహిళా పోలీసు లు ఆర్ .భవానీ , ఎస్ .అనుజ , లలిత జోస్నా, సత్య, పెద్ద సంఖ్యలో అంగన్వాడీ వర్కర్స్ వాలంటరీలు పాల్గున్నారు.

### ఎపిఎంఎఫ్ డైరీ ఆవిష్కరించిన టిటిడి ఛైర్మన్



తాడేపల్లి: జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు సహకారం అందిస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ 2020 డైరీని తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి బుధవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎపిఎంఎఫ్ కార్యక్రమాలను ఆయన అభినందించారు. మార్చి 4, 5 తేదీలలో మంగళగిరి హ్యాపీ రిసార్ట్స్ లో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశాలు విజయవంతం కావాలని సుబ్బారెడ్డి ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. డిల్లీబాబు రెడ్డి, ఎపిఎంఎఫ్ ప్రతినిధి బి. సతీష్ బాబు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రుద్రరాజు వెంకటరామరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి హుండీ లెక్కింపు



వన్‌టౌన్: శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో హుండీలను బుధవారం తెరచి లెక్కించగా వచ్చిన నగదు, బంగారం, వెండి వివరాలను అధికారులు వెల్లడించారు. రూ. 17,7,028లు నగదు రూపంలో, అన్నదానం నిమిత్తం రూ. 20,464లు కలిపి మొత్తం రూ. 17,99, 492లుగా లెక్కించారు. బంగారం 049 గ్రాముల 750 మి.గ్రా.లుగాను, వెండి గ్రా. 780లుగాను, విదేశీ ద్రవ్యం యుఎస్ఎ విలువ 18 డాలర్లు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమన్ 5 రియల్స్ లెక్కించడమైనది.

ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఆర్. శ్రీనివాస్, జూనియర్ సహాయకులు, సహాయ కమిషనర్ వారి కార్యాలయం, దేవాదాయ ధర్మాదాయ శాఖ, సహాయ కార్య నిర్వహణాధికారులు వి. రాంబాబు, వి.బి.వి. రమణ మూర్తి, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు బి. రాంబాబు, పర్యవేక్షకులు ఎస్‌వివిఎస్ఎస్ఏఎన్ రాజు, ఎ. త్రిమూర్తులు, జి. నాగేశ్వరరావు, మేనేజర్, ఆంధ్రా బ్యాంక్, కొత్తరోడ్, విశాఖపట్నం, వన్‌టౌన్ పోలీసు సిబ్బంది, శ్రీ హరి సేవ, గోపాలపట్నం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**గోపాలపట్నం నాయుడు గ్రాండ్ హోటల్లో నాంది ఫౌండేషన్ వారు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న 100 మంది మెరిట్ స్టూడెంట్స్‌ను, 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులును సెలెక్ట్ చేసి వారికి టైటాన్ కంపెనీ వారు స్పాన్సర్ చేసిన వాచస్ ను,షీల్డ్స్‌ను కార్యక్రమానికి ముఖ్య అధిదిగా పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.**

**కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రమణీ, సలోమీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.**

# విజయభాను సంపాదకీయం

## ట్రంప్ స్నేహబంధం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత పర్యటన గతంతో పోలిస్తే విశేషమైనదిగా నిలుస్తుంది. ఇప్ప టివరకు అమెరికా అధ్యక్షులు విదేశీ యాత్రలో భాగంగా ఇతర దేశాలతో పాటు భారత సందర్శనకు వచ్చారు. విధాన నిర్ణయాలు తీసుకునే సందర్భంలో భారత, పాకిస్థాన్ దేశాలను కలిపి ఆలోచించేవారు. కానీ ఇప్పుడు ట్రంప్ ప్రత్యేకించి భారత పర్యటన కోసమే రావడం అమెరికా విధానకర్తల దృక్కోణంలో మన దేశానికి పెరిగిన ప్రాధాన్యాన్ని సూచిస్తున్నది. ప్రధాని మోదీ కూడా తదనుగుణమైన స్వాగత ఏర్పాట్లుచేశారు. రహదారులకు ఇరువైపులా ప్రజలు స్వాగతం పలుకుతుండగా ప్రయాణించిన ట్రంప్, మోతెరా స్టేడియంలో లక్షకు పైగా జనాన్ని ఉద్దేశించి మాట్లాడా రు. ఆ మరుసటి రోజు పరిశ్రమల ప్రతినిధులతోనూ సమావేశమై వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. సాధారణంగా విదేశీ నాయకులు అధికారిక చర్చలతో పాటు అదనంగా పౌర కార్యక్రమాలలోనూ పాల్గొనడం పరిపాటి. కానీ ట్రంప్ పర్యటనలో ద్వైపాక్షిక చర్చలతో పాటు, ప్రజలతో కలిసిపోవడానికీ విశేష ప్రాధాన్యం ఉన్నది. ఈ ప్రజా కార్యక్రమాన్ని అమెరికాలో ట్రంప్ ఎన్నికల ప్రచారానికి ఉపయోగపడేదనే స్థాయికి కుదించి చూడకూడదు. రెండుదేశాల మధ్య భిన్న రంగాలలో సంబంధాలు బలపడుతూనే ఉన్నాయి. ఇందుకు రెండు దేశాల మధ్య కుదిరిన తాజా ఒప్పందాలే నిదర్శనం. అయితే దేశాల మధ్య అధికారిక సంబంధాలను నెరపడంతో పాటు, ఆ స్ఫూర్తిని ప్రజలకు చేర్చడం కూడా అవసరం. ఈ కోణంలో భారత్, అమెరికా సంబంధాలు మరిం త ఉన్నత స్థాయికి చేరుకున్నాయనే సందేశాన్ని ట్రంప్ పర్యటన ఇవ్వగలిగింది. ట్రంప్ పర్యటన సందర్భంగా రక్షణ, ఇంధన రంగాలలో భారీ ఒప్పందాలు కుదిరాయి. ఇస్లామిక్ ఉగ్రవాదంపై పోరుకు సహకరించుకోవాలనే అవగాహన కుదిరింది. వాణిజ్య చర్చలు ఇంకా సాగుతున్నాయి. ప్రధాని మోదీ చెప్పినట్టు- రెం డు దేశాల సంబంధాలు ప్రపంచస్థాయి సమగ్ర భాగస్వామ్యం స్థాయికి చేరుకున్నాయి. అయితే ద్వైపాక్షిక సంబంధాలు ప్రభుత్వాలకు మాత్రమే పరిమితం కాదని, వాటిని ప్రజలే నడిపిస్తున్నారని కూడా ఆయన అన్నారు. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో భారత్‌కు సోవియెట్ యూనియన్‌తో సాన్నిహిత్యం ఎక్కువగా ఉండేది. సోవియెట్ యూనియన్ భద్రతా మండలిలో భారత్‌కు బాసటగా ఉండేది. అనేకరంగాలలో భారత్ పురోభివృద్ధికి సహకరించింది. రక్షణరంగంలో ప్రధాన భాగస్వామి. అయినా భారత ప్రజలకు మాత్రం అమెరికా సమాజంతోనే సంబంధాలు ఎక్కువ. స్వాతంత్ర్యోద్యమ కాలంలో భారత మేధోవర్గానికి బ్రిటన్‌తో సంబంధాలు బలంగా ఉండేవి. ఆ తర్వాత అమెరికా సమాజంతో అల్లుకుపోయారు. ఇప్పుడు కొత్త అంతర్జాతీయ వ్యవస్థలో భారత్ అమెరికాకు అతి సులభంగా దగ్గర కాగలిగిందీ అంటే అందుకు ఈ సామాజిక సంబంధాలే కారణం. సోవియెట్ యూనియన్‌తో ఈ సామాజిక సంబంధాలు లేనప్పటికీ, ప్రజలలో అదొక మిత్ర దేశమనే భావన పాతుకుపోయింది. కానీ ఇప్పుడు అమెరికా సమాజంతో ఇక్కడి ప్రజలకు సాన్నిహిత్యం ఉన్నప్పటికీ, అమెరికాను పూర్తిస్థాయి మిత్రదేశంగా చూసే పరిస్థితి లేదు. అమెరికా ఆధిపత్యశక్తి అనే భావనే ఎక్కువ. ఇందుకు ప్రచ్ఛన్న యుద్ధకాలపు పరిస్థితులు ఒక కారణమైతే, అమెరికా వ్యవహరిస్తున్న తీరు మరో కారణం. రెండూ ప్రజాస్వామ్య దేశాలు. రెండు సమాజాల మధ్య భావసారూప్యం కూడా ఉన్నది. అయినా ఈ అనుకూలతను ద్వైపాక్షిక సంబంధాల పటిష్ఠతకు అమెరికా ఉపయోగించుకోలేకపోతున్నది. రెండుదేశాల నాయకులు ఈ అంశంపై దృష్టిసారించినట్టు కనబడుతున్నది. కానీ అమెరికా వైఖరిలో చాలా మార్పు అవసరం. భారత అమెరికా సంబంధాలు పటిష్ఠపడటం రెండు దేశాలకూ అవసరమే. పొరుగునే ఉన్న చైనా ప్రభావాన్ని కట్టడి చేయడానికి అమెరికాతో స్నేహం భారత్‌కు అవసరం. అభివృద్ధి చెందిన దేశంతో అనుబంధాన్ని అన్నిరంగాలకూ విస్తరించుకోవచ్చు. భారత విదేశాంగ విధానంలో వచ్చిన మౌలిక మార్పు మూలంగా అమెరికా ప్రాధాన్యం విస్మరించలేనిది. అమెరికా విదేశాంగ విధానంలోనూ భారత్ ప్రాధాన్యం పెరిగిపోయింది. ఇండో పసిఫిక్ ప్రాంతంలో వాణిజ్య మార్గాల రక్షణ కు, చైనా ప్రభావాన్ని కట్టడి చేయడానికి భారత్‌తో మైత్రి అవసరమని అమెరికా భావిస్తున్నది. అయితే అమెరికా దీనిని భౌగోళిక రాజకీయ అవసరంగా మాత్రమే భావించకూడదు. అమెరికాకు ఉపగ్రహంగా ఉండకుండా భారత్ స్వతంత్రతను కోరుకుంటుంది. యూరేషియా తదితర ప్రాంతాల్లో భారత విధానాలను గౌరవించాలి. వాణిజ్యరంగంలోనూ భారత్ వాదనలు కాదనలేనివి. నాలుగో పారిశ్రామిక విప్లవంగా భావిస్తున్న డిజిటల్ ఆర్థికవ్యవస్థలో భారత్ తన స్థానాన్ని పదిలపరచుకోవాలనుకోవడంలో తప్పేమీ లేదు. వాణిజ్య సుంకాలు, డేటా స్థానికీకరణ వంటి వివాదాలలో భారత్‌పై ఒత్తిడి తేకూడదు.

# రక్షణ దళాల ఉద్యోగులకు సంపూర్ణ సహకారం

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



వీసీ ప్రసాదరెడ్డికి జ్ఞాపికను బహూకరిస్తున్న కమోడోర్ ఎస్.అదిల్

ఆంధ్రాయూనివర్సిటీ : రక్షణ దళాల ఉద్యోగులకు సంపూర్ణ సహకారం అందించే దిశగా ఆంధ్రవిశ్వ విద్యాలయం పనిచేస్తోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఐఎన్ఎస్ విశ్వకర్మకు చెందిన ట్రైనింగ్ కమోండర్ కమోడోర్ ఎస్. అదిల్ మెహిదీన్ ఏయూకు విచ్చేసారు. వీసీ ప్రసాద రెడ్డికి జ్ఞాపికను బహూకరించి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఇండియన్ నేవీతో చేసుకున్న అవగాహన ఒప్పందాన్ని మరింత బలోపేతం చేసే విధంగా వర్సిటీ తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐఎన్ఎస్ విశ్వకర్మలో పనిచేస్తున్న హాల్ ఆర్టిఫీషియర్ సెయిలర్లకు బిఎస్సీ డిగ్రీని అందించే విధంగా ఈ ఎంఓయూ ఉపకరిస్తుం దన్నారు. వర్సిటీ అందిస్తున్న సహ కారానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఏయూ విద్యార్థులు ఎంపిక



విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతున్నారు. ఇటీవలే జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు పలువురు ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు ఎంపిక కావడం పట్ల క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ బాక్సింగ్ క్రీడాకారులకు ఎంతో కృషి చేసి చక్కటి బాక్సింగ్ క్రీడను నేర్పిన గురువులు, మరిడిమాంబ బాక్సింగ్ క్లబ్ కోచ్, ఏయూ ఉద్యోగి చెన్న అప్పలరాజు, సీనియర్ బాక్సర్, రిఫరీ దండు నాగేశ్వర రావు, అంతర్జాతీయ బాక్సింగ్ క్రీడాకారుడు, రైల్వే ఉద్యోగి దండు, సీనియర్ బాక్సర్ చెన్న ప్రవీణ్ కుమార్ తదితరులు విద్యార్థులను కుమార్ తదితరులు విద్యార్థులను అభినందించారు. ఏయూకు బాక్సింగ్ క్రీడలో అత్యున్నతమైన పతకాలను సాధించి విశ్వవిద్యాలయ క్యాతిని పెంపొందించాలని సూచించారు. విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తున్న విద్యార్థులు ఎంతో గర్వ కారణమన్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులు మాట్లాడుతూ తమ గురువు చెన్న అప్పలరాజు తమకు అందిస్తోన్న బాక్సింగ్ ద్వారా ఉద్యోగాలు సైతం పొందుతామని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత ఆనంద్, మరిడిమాంబ బాక్సింగ్ క్లబ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక్ దామోదర్ సావర్కర్‌కు బీజేపీ ఘన నివాళులు



విశాఖపట్నం: భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు వినాయక్ దామోదర్ సావర్కర్ కు విశాఖపట్నం బీజేపీ ఘన నివాళులు అర్పించింది. బీజేపీ నగర అధ్యక్షులు శ్రీ మేడపాటి రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బీజేపీ ఏపీ ప్రథమ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ పివి చలపతి రావు మాట్లాడుతూ ఒక కవిగా, రచయితగా, సంఘసంస్కర్తగా, స్వాతంత్ర్య సమరయోధునిగా బహుముఖ ప్రజ్ఞాశాలి ఐన సావర్కర్ భారతదేశ స్వాతంత్ర్య సమరంలో తనదైన ముద్ర వేశారని, బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను అండమాన్ జైల్లో వేసి అత్యంత దారుణంగా హింసించినప్పటికీ, 27 ఏళ్ళు దుర్భర జైలు జీవితం గడిపినప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ధీశాలిగా పేర్కొంటూ ఘన నివాళులర్పించారు. యుక్తవయసులోనే దేశ సేవ కోసం పరితపించి, బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరికో ఆదర్శంగా నిలిచిన ధైర్యశాలి, స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసి జైలుకు వెళ్లిన స్ఫూర్తి ప్రదాతగా వీర సావర్కర్ ను విశాఖ నగరాధ్యక్షులు శ్రీ మేడపాటి రవీంద్ర కొనయాడారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని ధారపోసిన వీర సావర్కర్ దేశ స్వాతంత్ర్యం అనంతరం హిందూ సమాజ సంస్కరణలు, అనైక్యత, అంటరానితనం మొదలగు సాంఘిక దురాచారాలను రూపుమాపి జాతిని సమైక్యం చేసేందుకు కృషి చేశారని శ్రీ రవీంద్ర నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీ పీవీ నారాయణ రావు, నగర కార్యవర్గ సభ్యులు శ్రీ కేశవకాంత్, శ్రీ రూపాకుల రవికుమార్, శ్రీ ప్రసాద్ కొప్పిశెట్టి, శ్రీ సిరసపల్లి నూకరాజు, కొప్పల రామ్ కుమార్, శ్రీ సూరాడ రాజు, శ్రీ గోలి శ్రీనివాస్ రావు, కొప్పిశెట్టి శంకర్ రావు, శ్రీ ఎస్ దానేశ్వర రావు, మరియు అధిక సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్ ఆర్ పార్టీ సేవకే అంకితం

## గ్రేటర్ విశాఖ ఎన్నికలలో పోటీచేయను

### -మాజీ డిప్యూటీ మేయర్ 'దాడి'



సింథియా/ములగాడ: వైకాపాలోనే కొనసాగుతూ పార్టీ బలోపేతానికి, గెలుపుకు కృషిచేస్తానని, రానున్న జీవీయంసీ ఎన్నికలలో పోటీ చేయాలనే ఉద్దేశ్యం లేదని మాజీ డిప్యూటీ మేయర్, వైకాపా నాయకుడు దాడి సత్యన్నారాయణ స్పష్టం చేసారు. బుధవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సత్యన్నారాయణ మాట్లాడుతూ ఈ మేరకు తన నిర్ణయాన్ని వైకాపా జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ కు తెలియజేస్తూ వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా రాజకీయాలలో క్రీయాశీలక పాత్ర పోషిస్తున్నానని, ప్రస్తుతం వైకాపాలోనే కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి మూడు దశాబ్దాలుకు పైకా రాజకీయాలలో ఉంటూ వివిద రాజకీయపార్టీ నాయకుల వద్ద పనిచేసానని తెలిపారు. మూడు పర్యాయాలు కార్పోరేటర్‌గా గెలిచి హ్యాట్రిక్ సాధించానని, అలాగే డిప్యూటీ మేయర్ గా విశాఖ ప్రజలకు సేవలందించానని తెలిపారు. విశాఖ ప్రజలు ముఖ్యంగా పారిశ్రామికప్రాంతంలోని ప్రజల మన్నలను పొందానని తెలిపారు. తన హాయాంలో కొండవాలు ప్రాంతాలలో మౌళిక వసతులు కల్పించడమే కాకుండా అభివృద్ధికి కృషి చేసానని, పలు సామాజిక వర్గాల సంక్షేమానికి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించానని అన్నారు. కొన్ని సంధర్భాలలో కొంతమంది రాజకీయ నాయకులు అడ్డుపడి తనకు పార్టీ టికెట్టు రాకుండా, కార్పోరేషన్ ఎన్నికలలో పోటీచేయకుండా అడ్డుకున్నారని అయినా తను ఇండిపెండింట్ గా పోటీ చేసినా ప్రజలు తనకే పట్టం కట్టారని అప్పట్లో అది సంచలనం అయ్యిందని తెలిపారు. అప్పటి పరిస్థితిలో పార్టీ టికెట్ ఎక్కడ ఇచ్చిన అక్కడ గెలిచి పార్టీ ప్రతీష్టను కాపాడనని అందుకు ప్రజల అశీస్సులే కారణమని తెలిపారు. ప్రస్తుతం కొన్ని కారణాల వలన తను రాబోయే కార్పోరేషన్ ఎన్నికలలో పోటీ చేయడం లేదని, అయితే పార్టీ తరుపున పారిశ్రామిక ప్రాంతంలోని ఏడు వార్డులలో ఎవరూ పోటీ చేసిన వారి గెలుపుకు తన వంతు కృషిచేయడమే కాకుండా తప్పకుండా గెలిపించే బాధ్యతను తన భుజంపై వేసుకుంటానని పార్టీ పెద్దలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# జాతీయ సేవాపథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి 'భాగ్యలక్ష్మి' కి అభినందనలు



గాజువాక: రాష్ట్ర స్థాయి యువజనోత్సవంలో పాల్గొన్న జాతీయ సేవా పథక ఆంధ్రయూనివర్శిటీ బృంద నాయకురాలు ఇ.పి.యస్. భాగ్యలక్ష్మిని బుధవారం పలువురు అభినందించారు. ఈ నెల 24, 25 వ తేదీలలో జాతీయ సేవా పథక రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలను గీతం విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ యువజనోత్సవాలలో 14 అంశాలలో నిర్వహించిన పోటీలలో రాష్ట్రంలోని 16 యూనివర్శిటీల నుంచి సుమారు 350మంది వలంటీర్లు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు.ఈ యువజనోత్సవాలలో ఆంధ్రయూనివర్శిటీ నుంచి జాతీయ సేవా పథకం తరపున జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి నాయకత్వంలో 23మంది వలంటీర్లు పాల్గొని రెండు అంశాలలో ( శాస్త్రీయ నృత్యంలో సెయింట్ జోసెఫ్ కళాశాల వలంటీర్ ఏంజిలినా, మిమిక్రిలో విజయనగరం ఎం.ఆర్.కళాశాల వలంటీరు కె. శ్రీకాంత్)లు ప్రథమ స్థానాలను పొందడంతో ఆంధ్రయూనివర్శిటీ యువజనోత్సవ టీంను, ఆంధ్రయూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి, విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథక కో-ఆర్డినేటర్ డా. ఎస్.హరనాథ్ వివిధ కళాశాల ప్రోగ్రాం అధికారులు, వలంటీర్లు సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ, యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, యువజన సంఘాల ప్రతినిదులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నాయకత్వంలో రెండు మొదటి బహుమతులను వలంటీర్లు గెలుపొందడం తనకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. తన కృషి గుర్తించి అభినందనలు తెలిపిన వారికి కృతజ్ఞతలని అన్నారు.

# ఏపీ బీసీ కమిషన్ సభ్యునికి ఘనస్వాగతం



ఆంధ్ర ప్రదేశ్ బీసీ కమిషన్ సభ్యునిగా నియమితులైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు పక్కి దివాకర్‌ను విశాఖ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాన్నిచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న జిల్లా బీసీ సెల్ నాయకుడు కొటాన రాము, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు రామన్నపాత్రుడు, మంత్రి రాజశేఖర్, మహిళా నాయకురాలు గండి జ్యోతి మరియు ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు



ఆంధ్ర ప్రదేశ్ బీసీ కమిషన్ సభ్యునిగా నియమితులైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు పక్కి దివాకర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైకాపా సీనియర్ మహిళా నాయకురాలు గండి జ్యోతి



ఆంధ్ర ప్రదేశ్ బీసీ కమిషన్ సభ్యునిగా నియమితులైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు పక్కి దివాకర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఆంధ్రప్రదేశ్ కళింగ అసోసియేషన్ అధ్యక్షుడు యతిరాజుల నాగేశ్వరరావు, కార్యదర్శి చింతాడ సురేష్ మరియు ఇతర కళింగ అసోసియేషన్ సభ్యులు

# బిసీల అభ్యున్నతికి కృషి చేస్తా - దివాకర్ పక్కి

విశాఖ సిటీః రాష్ట్రంలో ఉన్న బీసీ కులాలకు చెందిన అందరినీ ఒకేతాటిపై నడిపి సమన్వయంగా బీసీల అభివృద్ధికి, అభ్యున్నతికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ సభ్యునిగా నియమితులైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పక్కి దివాకర్ తెలిపారు. తనపై నమ్మకంతో ఇంతటి పదవిని అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ జంగా కృష్ణమూర్తికి మరియు వైకాపా పెద్దలకు రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు.

## అనాథ బాలలకు అన్నదాన కార్యక్రమం



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం గ్రామస్థుడు మార్నీడి.పండు తన తల్లి గారు మార్నీడి వెంకటరమణమ్మ 4వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె పేరున అన్నవరం గ్రామ శివారున గల శాంతి వర్దన మానసిక వికలాంగు స్కూలు నందు పిల్లలకు మార్నీడి పండు బేబి మౌనిక దంపతులు తమ తల్లి పేరున పిల్లలకు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నేడు మరిడిమాంబ ఉత్సవం

అనకాపల్లి : పట్టణంలోని విజయ రామరాజుపేటలో నేడు ఘనంగా మరిడిమాంబ ఉత్సవం నిర్విహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ ఆవిష్కరణ నిర్వాహకులు చేపట్టారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ ఆళ్ల శివరామసత్యనారాయణ, ఉపాధ్యక్షులు బొట్టా అప్పారావు నాయుడు, కార్యదర్శి పలకా రాము, కోశాధికారి పిట్ల బుడ్డీశ్వరరావు, మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంతంలో ఉన్న గవర, కాపు, శెట్టిబలిజ, యాదవులతో పాటు, ఇతర కులాలలను కలుపుకుని ఉత్సవం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాదికూడా ఉత్సవ నిర్వాహణకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

## కాగ్నిమెంట్ ఇండియాలో ఐటి ప్రొఫెషనల్‌గా రిషి



నర్సీపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో విశాఖపట్నం గాయత్రి విద్యా పరిషత్ రుషి కొండలో ఈ నెల 15న కాగ్నిజెంట్ ఇండియా కంపెనీ వారి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌కు హాజరైన నర్సీపట్నం ఏబిఎం డిగ్రీ కళాశాలలో బిఎస్సీ కంప్యూటర్ సైన్సెస్(ఎంపిసిఎస్) తృతీయ సంవవత్సరం చదువుతున్న బొప్పన రిషి ఐటి ప్రొఫెషనల్‌గా ఎంపికయ్యారు. 2లక్షల 45వేల వార్షిక వేతనంపై ఎంపికయ్యారు. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు, ఏరియా స్కిల్ ఆఫీసర్ కె.శ్రీనివాస్‌లు అభినందించారు.

## నాక్ అక్రిడేషన్ పై వర్క్ షాప్

యానాం : నాక్ ప్రక్రియ విధానంపై రెండు రోజుల పాటు యానాంలో ని డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష్ణన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వర్క్ షాప్ ను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పరుగు భాస్కరరెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు . ఈ సందర్భంగా క్వాలిటీ అసెస్మెంట్ ఎన్ హెన్స్మెంట్ ఎ జర్నీ విత్ నాక్ ' అనే అంశంపై జరిగే ఈ వర్క్ షాప్ ను పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. కళాశాలలు నాక్ గుర్తింపును పొందే విధానం గూర్చి ప్రారంభమయ్యే ఈ వర్క్ షాప్ లో విఎమ్ సంస్థల ఉన్ డాక్టర్ ఎమ్ సత్యనారాయణ , ఆ్న శివరాజీమంనా , ఐక్యూసి ఎ కోరినేటర్ వార్టి ప్రసాదరావు , వివిధ రాష్ట్రాల నుంచి పలువురు విద్యావేత్తలు పాల్గొంటారని కావున జిల్లాలోని వివిధ కళాశాలలు నాక్ గుర్తింపు పొందేందుకు ఈ వర్క్ షాప్ ఎంతగానో దోహదపడుతుందనిన్యాలు ఈ వర్క్ షాప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏయూ ప్రగతిలో భాగస్వాములు కావాలి



వీసీ ప్రసాదరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బృందం

ఏయూ: ఆంధ్రాయూనివర్సిటీ ప్రగతిలో భాగస్వాములుకావాలని వర్సిటీ ఉపకులపతి ఆచార్య ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. ఏషియా కామన్‌వెల్త్ ఎడ్యుకేషనల్ మీడియా సెంటర్, ఆంధ్రాయూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న వర్కుషాప్ బుధవారంతో ముగిసింది. విపత్తుల ప్రభావం, నిర్వహణ, తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై దేశ వ్యాప్తంగా పేరుగాంచిన వర్సిటీలనుంచి ప్రతినిధులు పాల్గొని తమ సందేహాలను, సలహాలను ఈ వర్కుషాప్‌లో చర్చించారు. అనంతరం ప్రతినిధులు వర్సిటీ ఉపకులపతి ఆచార్య ప్రసాదరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ 94 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ఆంధ్రా యూనివర్సిటీ గొప్పతనంను వివరించారు.

వర్సిటీలో ఎంతోమంది పేరొందినమేధావులు పనిచేసి ప్రపంచ స్థాయిలో వర్సిటీకి పేరుప్రఖ్యాతులు సంపాధించిపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వర్కుషాప్ కన్వీనర్ ఆచార్య కె.విశ్వేశ్వరరావు, సిఇఎంసిఏ ప్రోగ్రాం ఆఫీసర్ షిర్లే ప్రియాదీప్, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనుమాన స్థితిలో వివాహిత మృతి

### భర్త అత్త ఆడపడుచు కడతేర్చి ఉంటారని బంధువుల ఆరోపణ



సబ్బవరం : మండలంలోని అమృతపురం గ్రామంలో వివాహిత అనుమానాస్పద స్థితిలో మ ృతి చెందిందని, మృతికి కారణం, భర్త, అత్త, ఆడపడుచు, కారణమని మృతురాలు బంధువులు తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, అమృత పురానికి చెందిన వడిసెల నాగరాజుకు కె.కోటపాడు మండలం, గౌరపాలెం, గ్రామానికి చెందిన కృష్ణవేణి తో సుమారు 10 సంవత్సరాల క్రితం వివాహం అయిందని వీరికి పాప యశస్విని పది సంవత్సరాలు, మరియు బాబు మహేష్ ఆరు సంవత్సరాలు పిల్లలు ఉన్నారు. నాగరాజు జోడుగుళ్ళు లో టైర్ల ప్యాచ్ వర్క్ వేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు, స్వతహాగా నాగరాజు అనుమానించే మనసు కలిగి ఉండడంతో భార్యను బాధిస్తూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో బుధవారం తెల్లవారు జామున సుమారు నాలుగు గంటల సమయంలో కృష్ణవేణికి కడుపునొప్పి వచ్చిందని, హాస్పిటల్‌కి తీసుకొని వెళ్తున్నామని కృష్ణవేణి తల్లిదండ్రులకు నాగరాజు ఫోన్ చేసి చెప్పాడు. మరో అయిదు నిమిషాల్లోనే మళ్లీ కాల్ చేసి కృష్ణవేణి చనిపోయిందని చెప్పాడు. మృతి చెందిందని చెప్పడంతో అవాక్కయిన కృష్ణవేణి తల్లిదండ్రులు, అన్న మేనమామలు, హుటాహుటిన అమృత పురం చేరుకున్నారు. అప్పటికే కృష్ణవేణి చనిపోయి ఆరుబయటే వేసి ఉందని, అయితే ఆమె మృతి చెందిన వైనాన్ని, పరిశీలించా మని భర్తను ఏమైందని ప్రశ్నించగా, కడుపునొప్పి తాళలేక ఉరివేసుకొని చనిపోయింది అని అన్నారు. కానీ కృష్ణవేణి భర్త నాగరాజు అత్తమామలు ఆడపడుచుల వేధించి ఉరివేసి చంపి ఉంటారని ఈ మేరకు మేనమామ చిమ్మ అంకుల్ సీఐ చంద్రశేఖర్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో సిఐ చంద్రశేఖర్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## జిల్లాలో 21కోట్లతో 667 లేఅవుట్ల సిద్ధం



మాట్లాడుతున్న డ్వామా పిడి సతీష్

నాతవరం : జిల్లాలో 21 కోట్లతో 667 లేఅవుట్ల సిద్ధం చేసినట్లు డ్వామా పిడి వి.సతీష్ తెలిపారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైయస్సార్ గృహ పథకం లబ్ధిదారులకు ఉగాదికి ఇచ్చేందుకు జిల్లాలో ఇప్పటికి 345 లేఅవుట్లు పూర్తి అయినట్లు తెలిపారు. ఇంకా 221 లేఅవుట్లు పూర్తి కావల్సి ఉందన్నారు. జాతీయ ఉపాధి హామి పథకంతో ఈ పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. మార్చిలో 500 కోట్లతో వివిధ పనులు చేపట్టడం జరుగుతుందని, ఇందులో ముఖ్యంగా వ్యవసాయం గాను 60 శాతం ఉపాధి హామీ పథకం నిధులు మిగతా 40 శాతం రైతు సమకూర్చికోవాలని అన్నారు. ఇందులో జల సంరక్షణ పండ్ల తోటలు, జీడిమామిడి, పశువుల కొనేర్లకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. అలాగే 40 వేల కుటుం బాలకు 100 రోజుల పని కల్పించడం జరిగిందన్నారు. మన జిల్లా ద్వితీయ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్‌డిఓ కె.లక్ష్మీ శివ జ్యోతి, ఎపిడి శ్రీనివాస్, ఇన్‌చార్జ్ తహశీల్దార్ వివి.రమణ, ఎంపిడిఓ యాదగిరీశ్వరరావు, ఎపిఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ జూనియర్, డిగ్రీ కళాశాలల 15వ వార్షికోత్సవం




భీమునిపట్నం : తగరపువలస శ్రీక ృష్ణ జూనియర్, డిగ్రీ కళాశాలల 15వ వార్షికోత్సవం పెద్దిపాలెం లోని కింగ్స్ కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథి రిటైర్డ్ డి.ఎస్.పి టి.భాస్కరరావు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువు లోనే కాకుండా తమకు నచ్చిన ఏరంగంలోనైనా రాణించాలని అన్నారు. అలాగే బాగా చదువు కొని కాలేజీ కి తలిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. క ృష్ణా కాలేజ్ కరస్పాండెంట్ బి.నర్సింగరావు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణ తో చదువు కొని , మంచి రంగం లో స్థిర పడాలని అలాగే తల్లిదండ్రలకు , గురువులకు మంచి పేరు తెచ్చేలా మసలు కోవాలని కోరారు. విద్యార్థినీ, విద్యార్థులు చేసిన డ్యాన్స్‌లు అందరిని ఆనందింప చేసాయి. ఇందులో ఎవిఎన్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా. మధుసూదనరావు, కొప్పల రమేష్, సన్ స్కూల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, శ్రీక ృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె.సతీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఐ.రాజేష్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రోజెక్టుగా సిఎఫ్ఎంఎస్ ఫేజ్ -2



పెద్దాపురం : సిఎఫ్ఎంఎస్ ఫేజ్ 2 నూతనంగా ప్రారంభం కాబో తుందని సహాయ ఖజాధి కారి కాదా వెంకట రమణ అన్నారు. బుధవారం పెద్దాపురం డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యా లయం నందు డివిజనల్ స్థాయి సిఎఫ్ఎంఎస్ ఫేజ్ 2 ఒక రోజు ట్రైనింగ్ కార్యక్రమం సహాయ అధికారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా సిఎఫ్ ఎంఎస్ ఫేజ్ 2 పైలెట్ ప్రాజెక్టును 5 శాఖలు ప్రభుత్వం ప్రారంభిం చబోతుందని అన్నారు. దీనిలో భాగంగా 5 శాఖలలోని కొంతమందికి ఆర్థికశాఖ ద్వారా ఈ ప్రాజెక్టుపై శిక్షణ తీసుకున్నారని, వాళ్ళ ద్వారా ఇతర సిబ్బందికి తర్ఫీదు పొందగలరని అన్నారు. ఏ విధంగా సిఎఫ్ఎంఎస్ ఫేజ్-2లో చెయ్యాలో వివరిస్తారని అలాగే ఉద్యోగులకు సంబంధించి కాగిత రహిత బిల్లులు, సెలవు మరియు సరెండర్ లీవులు, ఇంక్రిమెంట్‌లు, అడ్వాన్స్‌లు, సిబ్బంది జీతాలు అన్నీ సిస్టమ్‌లోనే ప్రాసెస్ అవుతాయని అన్నారు. ఏ విధమైన మాన్యువల్ బిల్లులుగానీ, రికార్డులు గానీ అవసరం లేదని, అన్నీ ఆన్‌లైన్‌లోనే జనరేట్ అవుతాయని తెలిపారు. 5 శాఖలలో ఈ ప్రాజెక్టు నిర్వహిస్తుండగా మిగిలిన శాఖలలో కూడా దశలవారీగా ఆర్థికశాఖ ప్రారంభించబోతుందని చెప్పారు. అందరూ విధిగా తర్ఫీదు పొంది, విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై వుందని తెలిపారు. డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయం ఎస్‌టిఓ ఎంవివిఎస్ సోమయాజులు ఈ ప్రాజెక్టుపై వివరించారు. మరియు ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంకు జగ్గంపేట ఎస్‌టివో జహిరుద్దీన్, సిబ్బంది, పిఠాపురం ఎస్‌టిఓ ఎస్ఎ వల్లీ వారి సిబ్బంది, ప్రతిపాడు ఎస్‌టిఓ ఖాన్ మరియు వారి సిబ్బంది, తుని ఎస్‌టిఓ, వారి సిబ్బంది, రమణ, భూషణం, అలమూరు ఎస్‌టిఓ సిబ్బంది జె.సురేష్, పెద్దాపురం ట్రెజరీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కిరణ్‌బేడిపై ఉపరాష్ట్రపతికి మంత్రి మల్లాడి ఫిర్యాదు

- ఉద్దేశపూర్వకంగానే అభివృద్ధికి ఆటంకం
- చర్యలు తీసుకోవాలని ఆదారలతో వినతిపత్రం సమర్పణ



యానాం : కేంద్రపాలిత ప్రాంతమైనా పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడిపై భారత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడుకు పుదేచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఫిర్యాదు చేశారు. పాండిచ్చేరి విశ్వవిద్యాలయం 28వ స్నాతకోత్సవ వేడుకులలో పాల్గొనేందుకు బుధ వారం పుదుచ్చేరి వచ్చిన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును విమానాశ్రాయంలో మంత్రి మల్లాడి కలిసి వినతి పత్రం ఇచ్చారు. శాసనసభలో రాజ్యాంగ బద్ధంగా ఉన్న తమ హక్కులను గవర్నర్ కలరాస్తున్నరి వివరించారు. ముఖ్యంగా ఉద్దేశపూర్వకంగాను, దురుద్దేశంతో పుదుచ్చేరి,యానాం అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వివరించారు. ముఖ్యంగా యానాంకు సంబందించి కేంద్ర ప్రభుత్వం మంజురు చేసిన ఇంజనీరింగ్ కళాశాలకు పుదుచ్చేరి ప్రభుత్వ నుండి అనుమతులు ఇవ్వకపోవడం విద్యార్థులు సంవత్సరకాలం పాటు వృధ కావలసి వచ్చిందన్నారు. కేంద్ర ఇచ్చిన రాగూర్ సాంస్కృతిక కేంద్ర ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకపోవడం, పర్యాటకంగా అభివృద్ధి చేందుతున్న పుదుచ్చేరి సంవత్సర కాలంలో నాలుగుసార్లు ఇతర వేశాలలో పాల్గొనేందుకు వెళ్లకుండా అడుకోవడం, యానాం వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణంను అడ్డుకోవడం, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో జిఎస్ పిసి నష్టపరిహారం ఇచ్చినప్పటికి యానాంలో ఇంకా ఇవ్వకుండా అడ్డుకోవడం చేస్తున్నారని ఆరోపించారు. అదేవిదంగా కేంద్ర ప్రభుత్వం వరద రక్ష ఇగట్టుకు ఇచ్చిన 140 కోట్లు పూర్తి స్థాయి నిధుల పనులను అడ్డుకోవడం, దీంతో వరద ప్రభావిత ప్రాంతల్లో వారికి నోటీసులు ఇవ్వడం ఇల్లు కూల్చి చేస్తామని కోర్టులద్వారా నడిపిస్తున్నారని ఆరోపించారు. యానాంకు గవర్నర్ రెండు పర్యాయాలు వచ్చి నప్పుడు స్థానిక ప్రజప్రతినిధికి సమాచారం ఇవ్వకుండా ప్రజా ప్రతినిదుల చట్టంను పూర్తిగా దుర్వినియోగం చేసారాని ఆరోపిం చారు. తన తండ్రి విగ్రహన్ని స్వంత స్థలంలో ఏర్పాటుచేసుకున్న జికి వాటిపైనా విచారణ చేయడంటు అధికారులకు అదేశాలు జారిచేయ్యడం వంటివి ఉద్దేశపూర్వకంగానే యానాం అభివ ృద్ధిని అడ్డుకుంటున్నారని మంత్రి మల్లాడి ఆరోపించారు. ఈ మేరకు ఫిర్యాదును వాటికి సంబందించిన ఆధారాలతో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు ఇవ్వడం జరిగింది.

**In the Hon'ble Court of the Prl. Senior Civil Judge At Visakhapatnam**
**S.O.P. 3/20**

**Between:**
**P.Saraswathi & others ...Petitioners**
**And:**
**Superintedent of Post Office, Visakhapatnam ...Respondent**

**జనరల్ నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు కేసులో bearing cheque No.694491 dt.26-02-2011 **రూ.3,00,000/-** పైన పేర్కొనిన Respondent ద్వారా Petitioners తీసుకొనుటకు సదరు పిటీషనర్లు Suceession Certificate జారీ చేయమని కోరుతూ పై కోర్టులో పిటీషనును దాఖలు చేయగా సదరు కేసు తే.16-03-2020దీన వాయిదా అయి వున్నది. కావున దీనిపై ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఎడలతే **16-03-2020 దీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుటస్వయంగా గాని, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్షమందు తీర్మానించడమగునని తెలియ జేయడమైనది.

**(By Court Order)**

**S.Madhusudhana Rao**
**Advocate**
**Visakhapatnam**
**Cell : 9393962877**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.74/2019**

**Between:**
**Golagana Simhadri & 7 others ...Plaintiffs**
**And:**
**Bommidi Suryanarayana & 11 others ...Defendants**

**NOTICE**

**To**
**D4 : M/s Karthika Marine Products rep.by its Proprietor Puthuppulathu Gopal Mohanan, S/o.late C.K.Gopala, 54 yrs, R/at D.No.11-2-9/C, Daspalla Hills, Visakhapatnam.**

Please take notice that the above named plaintiff has instituted the above case against you and the same stands posted to **13-03-2020** for your appearance, on that day at **10-30A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence ex-parte.

**K. Trinadha Rao**
**K.V.S.Bharathi**
**Advocates,**
**Bheemunipatnam**
**Visakhapatnam**
**Cell : 9989721370**

**IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE, AT : VISAKHAPATNAM**
**O.S.469/2019**

Between:
**Suggu Uma Maheswari ...Plaintiff**
And:
**G.G.Narasimha Rao ...Defendant**

**SUIT SUMMON**

To,
**The Defendant :**
**Gopavarapu Gangadhara Narasimha Rao,**
S/o. Kumar Rao, Hindu, aged about 35 years,
Rly. Qtr. No.673/G, DBK Quarters,
DRM Office backside, Visakhapatnam.-04

Take notice that the above named plaintiff has instituted the above suit against you for a sum of Rs.3,37,333/- with interest and costs. You are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above suit on **03-03-2020 at 10.30 A.M.** In default of your appearance on that day the suit will be heard and determined in your absence.

**ADAPA VENKATESWARA RAO**
Advocate,
D.No.44-45-35, Narendra Nagar,
Visakhapatnam-16.

# సిటియూ ప్రత్యేక అధికారిగా ఆచార్య లజపతిరాయ్

**ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి**

ఆంధ్రాయూనివర్శిటీ : కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం ప్రత్యేక అధికారిగా ఆచార్య హెచ్.లజపతి రాయ్ నియమితు లయ్యారు. బుధవారం సాయంత్రం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో లజపతిరాయ్‌కి ఉత్తర్వులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. గతంలో లజపతి రాయ్ శ్రీకాకుళం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా, శ్రీ క్రిష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రెక్టార్‌గా, ఆచార్యునిగా సేవలు అందించారు.



వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న ఆచార్య లజపతిరాయ్

# టీడీపీ ఆధ్వర్యంలో ర్యాలీ




భీమునిపట్నం : రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న అ నైతిక విధివిధానాలకు వ్యతిరేకంగా టీడీపీ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు చేపట్టిన ప్రజాచైతన్య యాత్ర కు మద్దతు గా భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు, తగరపు వలస డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక టీడీపీ కార్యాలయం నుంచి మొదలై గంటస్థంబం వరకూ సాగింది ఈ సందర్భంగా భీమిలి డివిజన్ టి డి పి అధ్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ నవరత్నాలు తో సామాన్యుల నడ్డివిరిచే పద్ధతిలో పరిపాలన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఉందని నవరత్నాలు కాదని నవమోసాల పాలననీ అన్నారు. నవమోసాల పాలనలో భాగంగా 9 రద్దులు,9 భారాలు 9 మోసాలు పాలన కారణంగా అభాగ్యులుగా మారుతున్న ఐదున్నర కోట్ల ఆంధ్రులను అక్కున చేర్చుకొని నేనున్నానంటూ ప్రజా చైతన్య యాత్ర ద్వారా మన ముందుకు వస్తున్న తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మొక్కవోని దీక్షతో చేపట్టిన ప్రజాచైతన్య యాత్రను విజయవంతం చేయాలని తెలిపారు. సంపదను స ృష్టించడం చేతకాక పేదల సంక్షేమ ఫలాలను అను క్షణం రద్దుచేసి పేద మధ్య తరగతి వారికి కన్నీరు పెట్టిస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వమని గంటా నూకరాజు తెలియజేసారు. తగరపు వలస డివిజన్ అధ్యక్షుడు తమ్మిన సూరి బాబు మాట్లాడుతూ నారా చంద్ర బాబు నాయుడు చేపట్టిన ప్రజా చైతన్య యాత్రను ఆదర్శంగా తీసుకొని ప్రతీ కార్యకర్త పనిచేయాలని వైసీపీ ప్రభుత్వం అభివ ృద్ధి కంటే ప్రతిపక్షం వారిని బయపెట్టి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడు తున్నారని, భయపెట్టి కక్షసాధింపు రాజకీయాలకు నాంది పలికా రని ఇలాంటి రాజకీయాలు సరైనవికాదని అన్నారు. ఎప్పుడూ విశాఖపట్నంలో ఇలాంటి నీచమైన రాజకీయాలు లేవని వీటికి స్వస్తి పలకాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారోజు సత్యవర ప్రసాద్, మద్దిల గురుమూర్తి, మారోజు సంజీవకుమార్, పైడిపల్లి నర్సింగ రావు, వియ్యపు పోతురాజు, చిలకా నర్సింగరావు, రవ్వ వెంకటరావు, సంకురుబుక్త జోగారావు, కంచెర్ల కామేష్, వాడ మొదలు సత్యారావు, జలగడుగుల మురళి, మాజీ కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వికాసం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

**వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి**




ఆంధ్రాయూనివర్శిటీ : గామీణ వికాసం సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం జువాలజీ విభాగ సమావేశ మందిరంలో ఉన్నత భారత్ అభియాన్‌లో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యాన్ని కార్యరూపంలో చూపడానికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. గ్రామ సెక్రటేరియల్‌లను స్థాపించి పరిపాలన గ్రామస్థాయిలో జరిగే అవకాశాన్ని ముఖ్యమంత్రి కల్పించారన్నారు. ఉన్నత్ భారత్ అభియాన్ లో భాగంగా విద్యార్థులు చేపట్టే సమాజహిత కార్యక్రమాలకు ప్రత్యేకంగా మార్కులను అందించే దిశగా యోచన చేస్తున్నామన్నారు.

ఐఐటి దిల్లీ ఆచార్యులు దిబాకర్ రక్షిత్ గ్రామీణ స్థాయి నుంచి విభిన్న కార్యక్రమాలను నిర్వహించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఐఐటి దిల్లీ ఆచార్యులు మానవీ అజిత్ సింగ్ మాట్లాడుతూ ఉన్నత్ భారత్ అభియాన్ లక్ష్యాలను, ఆవశ్యకతను తెలియజేశారు. ఉన్నత్ భారత్ అభియాన్ ప్రాంతీయ సమన్వయ కర్త ఆచార్య జి.నాగరాజ ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో 86 మంది ప్రాంతీయ సమన్వయకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆచార్య ఏ.బి.ఎస్.వి రంగారావు, యుబిఏ సమన్వయకర్త డాక్టర్ పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# బొత్స సమక్షంలో వైసీపీలోకి చేరిన 'మలసాల'



అనకాపల్లి : కశింకోట మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మలసాల కిషోర్ బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నగరపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమక్షంలో తీర్థం పుచ్చుకున్నారు. బొత్స కండువా వేసి ఆహ్వానం పలికారు. ఆయనతో పాటు కోపరేటీవ్ బ్యాంకు అధ్యక్షుడు కలిగట్ల సింహాద్రి పాలసొసైటీ మాజీ అధ్యక్షులు కొట్టె సత్తిబాబు, మాజీ సర్పంచ్‌లు మజ్జి ప్రకాశరావు, కరణం రమణ, బుద్ద శ్రీను, బొట్టారాజావు, బద్దె చెల్లయ్యనాయుడు, అల్లం మాణిక్యాలరావు, పందల యల్లయ్యనాయుడు, కలిగెట్ల బాపునాయుడు, అందె రమణ, మాజీ కన్నబాబు, ఎర్రంశెట్టి శ్రీను, ఒమ్మి గంగునాయుడు, కరక సోమునాయుడు, బలిజ ముసిలినాయుడు, తదితరులు పార్టీలో చేరారు. ఉదయం 8 గంటలకు కశింకోట నుండి పెద్ద ఎత్తున అనుచరులతో కిషోర్ విశాఖపట్నం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. చేరిక అనంతరం కిషోర్ మాట్లాడుతూ పార్టీకి ప్రజలుకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై వారధిలా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు తిప్పలనాగిరెడ్డి, పెట్ల ఉమాశంకర్ గణేష్, పార్టీ నాయకులు దంతులూరి దిలీప్, మళ్ల బుల్లిబాబు, గొల్లవిల్లి శ్రీను, గొర్లి సూరిబాబు, దంతూలూరి శ్రీధర్‌రాజు, పలకా రవి తదితరులు పాల్గొన్నారు.

## డా.ఎస్ఆర్‌కె గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలో కెమిస్ట్రీ సెమినార్

యానాం: స్థానిక ఎస్ఆర్‌కె గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల రసాయనిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త బోగా ఆర్ లాబ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా.బోగా రమేష్‌బాబు 'డ్రగ్ డిస్కవరీ లలో కెమిస్ట్రీ, బయాలజీ రంగాల ప్రాముఖ్యత, ఫార్మా రంగంలో ఉద్యోగ అవకాశములు' అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్య క్రమంలో శ్రీనివాస్, సిద్ధిరెడ్డి. సుధాకర్, ప్రభాకర్, శ్రీలత, నరేష్ పాల్గొన్నారు.




## ఈనెల 28 వరకు ఎస్బిఐ ఆల్ ఇండియా

# ఇంటర్ సర్కిల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్



విశాఖపట్నం : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 24.02.2020 నుండి 28.02.2020 వరకు విశాఖపట్నంలోని రైల్వే ఫుట్బాల్ మైదానంలో ఆల్ ఇండియా ఇంటర్ సర్కిల్ ఫుట్ టోర్నమెంట్ నిర్వహిస్తోంది. టోర్నమెంట్ 3 వ రోజు 6 మ్యాచ్‌లుగా 12 జట్లు ఆడుతున్నాయి. మొదటి మ్యాచ్ హైదరాబాద్, అహ్మదాబాద్ సర్కిల్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు 3-0తో విజయం సాధించింది.

అహ్మదాబాద్ సర్కిల్‌కు చెందిన మిస్టర్ మక్వానా రావును మ్యాన్ ది మ్యాచ్‌గా ప్రకటించారు. అమరావతి మరియు నార్త్-ఈస్ట్ సర్కిల్ మధ్య జరిగిన మ్యాచ్‌లో, నార్త్-ఈ సర్కిల్ 2 గోల్స్‌తో అమరావతి సర్కిల్ మీద విజేతగా నిలిచింది మరియు నార్త్-ఈస్ట్ సర్కిల్‌కు చెందిన మిస్టర్ పికాను మ్యాన్ ఆఫ్ టి మ్యాచ్‌గా ప్రకటించారు.ఢిల్లీ మరియు లక్నో సర్కిల్స్ మధ్య జరిగిన మ్యాచ్ చాలా ఆసక్తికరంగా జరిగింది, ఇందులో ఢిల్లీ 4-0 గోల్స్ తో లక్నో మీద విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గ్రహీత ఢిల్లీకి చెందిన మిస్టర్ ప్రశాంత్. నాల్గవ మ్యాచ్ ముంబై మరియు పాట్నా మధ్య జరిగింది మరియు మ్యాచ్ 1-1తో డ్రాగా ముగిసింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గ్రహీత ముంబై సర్కిల్‌కు చెందిన మిస్టర్ ఎస్ మోరీ. కోల్‌కతా, చండీగర్ మధ్య జరిగిన 5 వ మ్యాచ్ ప్రేక్షకులకు అద్భుతమైన మరియు థ్రిల్లింగ్ అనుభవాన్ని ఇచ్చింది, అయితే మ్యాచ్ 2-2తో డ్రా అయ్యింది.

బుధవారం 6 వ మరియు చివరి మ్యాచ్, భువనేశ్వర్ మరియు భోపాల్ సర్కిల్ జట్ల మధ్య జరిగింది మరియు స్కోర్లు 0-0. విశాఖపట్నం మాడ్యూల్ హెడ్ శ్రీ వై సత్యనారాయణ ప్రసాద్ భువనేశ్వర్ సర్కిల్‌కు చెందిన మిస్టర్ ఆర్‌పి సింగ్‌కు మ్యాన్ ది మ్యాచ్ ట్రోఫీని అందజేశారు.

# ప్రాంతీయ కేంద్రాన్ని సందర్శించిన ఇగ్నో కులపతి

**- ఇగ్నో కులపతి ఆచార్య నాగేశ్వరరావు విశాఖపట్నం ప్రాంతీయ కేంద్ర సందర్శన - ఇగ్నో కార్యకలాపాలపై సమీక్ష**

విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) కులపతి గౌరవనీయులు ఆచార్య నాగేశ్వర రావు నేడు విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రాన్ని సందర్శించారు. ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. ఎస్. రాజారావు ప్రాంతీయ కేంద్ర కార్యాలయ ఆవరణలో గౌరవ కులపతికి స్వాగతం పలికారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలోని 5 జిల్లాలలో ఉన్న 16 అధ్యయన కేంద్రాల పనితీరు, విశాఖపట్నం ప్రాంతీయ కేంద్ర పరిధిలో ఇగ్నో అడ్మిషన్లు, కోర్సుల నిర్వహణ, విద్యార్థి సేవలు మొదలైన అంశాలపై సవివర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య నాగేశ్వరరావు మాట్లాడుతూ గడప గడపకూ ఇగ్నో కోర్సులు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని, దూరవిద్యా విధానంద్వారా ఎక్కువమందికి ఉన్నత విద్యావకాశాలు కల్పించ గలమని, తద్వారా దేశ అభివృద్ధిలో భాగస్వాములం కావాలని అన్నారు. ఇగ్నోకి స్వతంత్రంగా ఆన్లైన్ కోర్సులు అందించే అనుమతి లభించిందని, దీనిద్వారా దేశవ్యాప్తంగా ఆదరణ ఉన్న ఏన్నో కోర్సులను ఆన్లైన్ విధానంద్వారా ఎక్కువమందికి చేరవేయగలమని అన్నారు. ఇప్పటికే ఉన్న 3 ఆన్లైన్ కోర్సులకు తోడుగా మరిన్ని పిజి కోర్సులు రాబోయే

జులై అడ్మిషన్లకు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఇగ్నో ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి సేవలలో ఎలాంటి లోపం రానీయ కూడదని, విద్యార్థుల ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిచ్చి ఎప్పట ికప్పుడు సరైన సమాచారాన్ని అందించాలని, ప్రాంతీయ కేంద్రం పరిధిలో రాబోయే రోజుల్లో ఇగ్నో కోర్సులలో అడ్మిషన్లు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, కొత్త కొత్త కోర్సులను ఈ ప్రాంతంలో అందించాలని కోరారు. ఈ సమావేశంలో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా.గోనిపాటి ధర్మారావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.




# వెలుగు కార్యక్రమాలపై అవగాహన



మాట్లాడుతున్న వెలుగు ఏపిఎం గోవిందరావు

గొలుగొండ : మండలంలోని ఏటిగైరంపేట గ్రామ సచివాలయంలో డిఆర్‌డి, వెలుగు కార్యక్రమాలపై వెలుగు ఏపిఎం గోవిందరావు వెల్ఫేర్ అసిస్టెంట్స్, విఒఎలకు, వాలంటీర్లు స్వయం సహాయక సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి శ్రమ యోగి మానే దాన్ పెన్షన్ స్కీం 60 ఇయర్స్ దాటినా తర్వాత రూ.3వేల పెన్షన్ కార్య క్రమంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాల, గ్రామ సంఘాలు బలోపేతం చేసి అంశాల గురించి తెలియజేశామన్నారు.

అలాగే వైయస్సార్ ఆసరా, 0 వడ్డీ రుణాలు అర్హత గురించి, బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాలు మంజూరు గురించి వైయస్సార్ బీమా, పెళ్లి కానుక వంటి కార్యక్రమాలు పై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో పాకలపాడు, కొమిర, వైజి పేట వెల్ఫేర్ అసిస్టెంట్స్, సిసి గోవిందు, తల్లిబాబు, అప్పల నాయుడు, నూకరాజు, విఒఎలు పాల్గొన్నారు.

# పీఠముడిలో పెద్దాపురం మెయిన్‌రోడ్డు విస్తరణ



పెద్దాపురం : పెద్దాపురం మెయిన్ రోడ్డు విస్తరణ 'పీఠముడి' లా మారినది. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శేఖర్, టీపీఓ ఉమ, టీపీఎస్ శేషగిరిరావుల ఆధ్వ ర్యంలో స్థానిక మెయిన్‌రోడ్డు విస్తరణపై ఆ ప్రాంతంలో గల పలు రకాల వ్యాపారస్తుల అభిప్రాయాలను అధికారులు సేకరించారు. ఈ నేపధ్యంలో మెయిన్‌రోడ్డు వేముల వారి జంక్షన్ నుండి వెంకటేశ్వర స్వామి గుడి వరకు విస్తరణకు ప్రభుత్వంనకు ప్రతిపాదనలు పంప వలసి వున్నందున, వ్యాపారులు తమ అభిప్రాయాలు తెలుపమని అధికారులు కోరారు.

దీనిపై స్థానిక సీనియర్ అడ్వకేట్ మంగిపూడి సూర్యనారాయణ మాట్లాడుతూ, సదరు విషయం కోర్టు పరిధిలో ఉన్నందున, వ్యాపారుల అనుమతి తీసుకోవాలని, లేనిఎడల తొలగింపు తప్పనిసరి అయితే కాంపెన్‌సేషన్ ఇవ్వాలని తెలిపారు. మరియు తొలగించబడిన భవనముల విలువలు పై అధికారులకు తెలుపవలెనని అడ్వకేట్ కోరారు.

దీనిపై అధికారులు స్పందిస్తూ కాంపెన్‌సేషన్ ఇవ్వడం కుదరదని, వ్యాపార అభివృద్ధికి ఆ ప్రాంతం విస్తరణకు 35 అడుగుల వరకు ప్రయత్నిస్తామని అధికారులు తెలిపారు. అయితే కొంతమంది ప్రస్తుతం ఉన్నది ఉన్నట్లు రోడ్డు వేయమని కోరారు. రోడ్డు విస్తరణకు ఆ ప్రాంత వ్యాపారులు లిఖిత పూర్వకంగా, తమ అంగీకారం తప్పక తెలియపరచాలని కమిషనర్ శేఖర్ తెలిపారు. అయితే వివిధ ప్రతిపాదనలు, ఆలోచనల నేపధ్యంలో పెద్దాపురం మెయిన్‌రోడ్డు విస్తరణ ప్రస్తుతం తాత్కాలికంగా ఆగిపోయినది. ఈ సమావేశంలో సుమారు 60మంది వ్యాపారులు, అధికారులు పాల్గొన్నారు.

## 31లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అక్కయ్యపాలెం: విశాఖ ఉత్తర నియోజకవర్గం 32 వార్డు 21లక్షలుతో శ్రామికనగర్ బి.టి రోడ్డు నిర్మాణం,10లక్షలుతో అబిద్ నగర్లో డ్రైన్లు,ఫుట్ పాత్ నిర్మాణం కోసం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డి ఇ వెంకటరావు, ఇ ఇ రత్నాల రాజు, ఏ ఇ నరసింహ మూర్తి, మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీనివాస్, గుడ్ల రమణి, సేనపతి అప్పారావు, సారిపల్లి గోవింద, కొణతాల రేవతి రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకన్న కళ్యాణోత్సవం

కాకినాడ: స్థానిక డైరీఫారమ్ సమీపాన ఉన్న పళ్ళంరాజు నగర్ మూడవ వీధిలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారికి శ్రవణానక్షత్ర సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఖండవల్లి వెంకట రమణాచార్యులు చే కళ్యాణోత్సవం ఘనంగా జరిగిందని కార్యదర్శి ఎమ్. విక్రమ్ తెలిపారు. భక్తుల సమక్షంలో స్వామివారి విశేష కళ్యాణోత్సవం నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగిందన్నారు. స్వామివారి అనుగ్రహంతో భక్తులకు విశేషమైన శుభకార్యాలు జరగాలన్న ఆకాంక్షను ఆలయకమిటి భగవంతున్ని నిత్యము ప్రార్ధిస్తోందని చెప్పారు.

## జగనన్న వసతి దీవెన కార్డులు పంపిణీ



కోటవురట్లః కోటవురట్ల మండలం కె.వెంకటాపురంలో జగనన్న వసతి దీవెన కార్డులను కోటవురట్ల మండలం వైసిపి కన్వీనర్ పైల రమేష్ చేతుల మీదుగా అర్హులైన 89 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న వసతి దీవెన ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేయతలపెట్టిన నవరత్నాల్లో ఇది ఒక హామీ అని, విద్యార్థులు ఉన్నత విద్య అందించడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఒక్కరైనా ఉన్నత స్థాయికి ఎదిగితే ఆ కుటుంబానికి ఎంతో వెలుగు అన్నారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇప్పటికీ అమ్మఒడి అమలైందన్నారు. ఇప్పుడు జగనన్న వసతి దీవెన పథకం ద్వారా ఉన్నత విద్య కోర్సులు చదివే వారికి భోజన, వసతి నిమిత్తం సంవత్సరానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే విద్యార్థుల తల్లుల అకౌంట్‌లో ఈ సొమ్ము జమ చేయబడిందన్నారు. ఈ కార్యక్రమంలో కోటవురట్ల మండల బిసి సెల్ అధ్యక్షులు పైల నానిబాబు, ఎంఎస్ఎన్.మూర్తి, గ్రామ వాలంటీర్లు కోఆర్డినేటర్ పి.శ్రీరామ్మూర్తి, రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అనారోగ్యతో బాధపడుతున్న విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన అంబటి శైలేష్



విశాఖపట్నం: 38వ వార్డుకి చెందిన తనూజ అనే విద్యార్థి మీవీ స్కూల్లో 10వ తరగతి చదువుతున్నది.. తనూజ గత కొన్నాళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నది.. విషయం తెలుసుకున్న వైస్సార్సీపీ యువజన విభాగం ప్రధానకార్యదర్శి అంబటి శైలేష్ ఆమెకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చి ఆ నగదు బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ రాజు, విశ్వనాధరాజు సమక్షంలో కుటుంబ సభ్యులకు అందచేశారు.

## కళ్యాణ రావుకు అభినందన



కాకినాడ: రాష్ట్ర స్థాయి ఏపీ సీఎం కప్ 2020బాల్ బాట్మింటన్ పోటీలలో 3వ స్థానంలో విజయం సాధించిన నిమ్మకాయల కళ్యాణరావును కమీషనర్ రమేష్ అభినందించారు.కళ్యాణరావు నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్నడు.ఈనెల 22 నుండి 24 వరకు నెల్లూరు జిల్లా పొదలకూరులో ఈ పోటీలు నిర్వహించారు.

## వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి : డా. రాఘవేంద్రరావు




కాకినాడ : వ్యాధులపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎమ్.రాఘవేంద్రరావు సూచించారు.పీఎంపీ అసోసియేషన్ కాకినాడ యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక పీఆర్ జూనియర్ కళాశాలలో అవగాహనా సదస్సు జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన డా.రాఘవేంద్రరావు మాట్లాడుతూ ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్ భారత్‌లో వ్యాప్తికి వాతావరణం అనుకూలించదని తెలిపారు.దానిగురించి పెద్దగా భయపడాలసిన అవసరం లేదని, అయినా వ్యాధిపట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.హెచ్‌సిజి కేన్సర్ ఆసుపత్రి విశాఖపట్నం ఎండీ డా.ప్రదీప్ భాస్కర్ మాట్లాడుతూ కేన్సర్ వ్యాధి ప్రాణాంతకం అయినప్పటికీ ముందుగానే గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే అరికట్టేందుకు అవకాశాలు ఉంటాయని తెలిపారు. మంచి ఆహారపుఅలవాట్లు చేసుకోవడం వల్ల వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని అన్నారు. పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు డా.కె.తాతారావు మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా తమ అసోసియేషన్ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.జిఎస్ఆర్ కృష్ణారావు,ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ జి.ధనకృష్ణ,అసోసియేషన్ కోశాధికారి జి.సూరిబాబు,కార్యదర్శి కె.శ్రీనివాస రావు,ఉపాధ్యక్షుడు ఎన్.శ్రీనివాస రావు,గౌరవ సలహాదారు సిహెచ్. వి.శాస్త్రి, ఎస్.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియుకెలో "ఎక్లోర్ 2020" మేనేజ్‌మెంట్ టెక్‌ఫెస్ట్ ప్రారంభం

కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు అలూమ్ని ఆడిటోరియం నందు స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (ఎస్ఎంఎస్) విభాగం వారు "ఎక్లోర్ 2020" మేనేజ్‌మెంట్ టెక్‌ఫెస్ట్‌ను నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి రెక్టార్ ప్రొ.జి.వి.ఆర్. ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా విచ్చేయగా, గౌరవ అతిథిగా ఓఎస్‌డి ప్రొ.వి.రవీంద్రనాధ్ హాజరయ్యారు. కాకినాడ ఓఎన్‌జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ అరవింద్ మొర్బలె, కాకినాడ ఓఎన్‌జిసి హెచ్ఆర్ శ్రీ డి.మల్లిక్‌లు విశిష్ట అతిథులుగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన గావించారు. ఎస్ఎంఎస్ డైరెక్టర్ ప్రొ.ఏ.కృష్ణమోహన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలకగా ఎస్ఎంఎస్ విభాగం అధ్యాపకులు డా.పివివి.సత్యనారాయణ, డా.ఎన్.ఎం.జ్యోతిర్మయిలు ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రెక్టార్ ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ ఇటువంటి టెక్‌ఫెస్ట్‌ల ద్వారా మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఆధునిక పోకడలను మెరుగు పర్చుకుని నూతన ఆలోచనలు మరియు ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. ప్రస్తుత కాలంలో నూతన ఒరవడిలతో వెలుగులోకి వస్తున్న మేనేజ్‌మెంట్ అంశాలను విద్యార్థులు అందిపుచ్చుకుని సమాజాభివృద్ధికి తమ వంతు తోడ్పాటునందించాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కన్నా మేనేజ్‌మెంట్ విద్యార్థులు నైపుణ్యాలు కలిగినట్లయితే వారికి అవకాశాలు మెండుగా ఉన్నాయని, విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఓఎస్‌డి ప్రొ.వి.రవీంద్రనాధ్ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్యార్థులు సమస్యలను సానుకూల దృక్పధంతో పరిష్కరించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత విద్యా విధానం సాంకేతికతతో కూడుకున్నదని, అందువలన మేనేజ్‌మెంట్ విద్యార్థులు టెక్నాలజీ మేనేజ్‌మెంట్‌కు ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఇప్పటి మేనేజీరియల్ కార్యకలాపాలను నిర్వహించడంలో డేటా సైన్సెస్ ముఖ్యపాత్ర వహిస్తుందన్నారు. మేనేజ్‌మెంట్ స్టడీస్ పాఠ్యాంశాలలో డేటా సైన్సెస్‌కు సంబంధించిన మరిన్ని పాఠ్యాంశాలను పొందుపర్చాలని సూచించారు. ఓఎన్‌జిసి ఈడి శ్రీ అరవింద్ మొర్బలె మాట్లాడుతూ అభ్యసన అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని, విద్యార్థులు నూతన అంశాలను నేర్చుకుంటూ తమలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. నూతన ఆలోచనలకు, ఆవిష్కరణలకు ప్రయోగాలు చేస్తూ విద్యతో పాటు ఇతర సామాజిక అంశాలకు కూడా ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఓఎన్‌జిసి హెచ్ఆర్ శ్రీ డి.మల్లిక్ మాట్లాడుతూ వ్యాపార నిర్వహణలో రోజురోజుకు అనేక మార్పులు వస్తున్నాయని, వాటికి అనుగుణంగా మేనేజ్‌మెంట్ విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలన్నారు. ఏదైనా ఒక పనిని ప్రారంభిస్తే దానిని పూర్తి చేసేంత వరకు విశ్రమించకూడదని, వ్యాపార నిర్వహణలో సరికొత్త పోకడలను అనుసరిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని దేశాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలన్నారు. అనంతరం అతిథులను మెమెంటోలతో సత్కరించగా డా.పివివి.సత్యనారాయణ కార్యక్రమానికి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల మేనేజ్‌మెంట్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌తో టాలీవుడ్ అగ్ర నిర్మాతల భేటీ



తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో తెలుగు సినీ పరిశ్రమ అగ్ర నిర్మాతలు భేటీ అయ్యారు. గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేనివంశీతో పాటు నిర్మాతలు దగ్గుబాటి సురేష్, శ్యాంప్రసాద్‌రెడ్డిలతో పాటు జెమిని కిరణ్‌లతో కూడిన బృందం సీఎం జగన్‌ను క్యాంపు కార్యాలయంలో కలిసింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. హుద్‌హుద్ తుఫాను సమయంలో ఇళ్లు కోల్పోయిన బాధితుల కోసం సినీపరిశ్రమ సాయంతో 320 ఇళ్లు నిర్మించిన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకొచ్చామన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తయినందున వాటిని ప్రారంభించి హుద్‌హుద్ సమయంలో ఇళ్లు కోల్పోయిన వారికి అందించాలని విజ్ఞప్తి చేశామన్నారు. దీని కోసం తెలుగు సినీపరిశ్రమంతా రెండు రోజుల పాటు అన్ని కార్యక్రమాలు నిలిపివేసి, ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు టెలీథాన్ పేరుతో ప్రత్యేక షో నిర్వహించామని చెప్పారు. ఆ షో నిర్వహణ ద్వారా వచ్చిన రూ.15 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టామని చెప్పారు. ఆ ఇళ్ల నిర్మాణం ఇప్పుడు పూర్తైందని.. అదే విషయాన్ని ముఖ్యమంత్రికి వివరించామని చెప్పారు. పూర్తైన ఇళ్లను పేదలకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామన్నారు. అందుకు సీఎం వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించారని వెల్లడించారు.



## ఇఎస్ఐ ఆసుపత్రిని కేటాయించాలి

### కేంద్ర మంత్రి గంగ్వార్‌కు నల్లా వినతి



అమలాపురం : రాష్ట్రంలోని ప్రతీ పార్లమెంటు నియోజకవర్గానికి ఒక ఇఎస్ఐ ఆసుపత్రి ఉండేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర కార్మిక శాఖామంత్రి సంతోష్‌కుమార్ గంగ్వార్‌కు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్‌కుమార్ విన్నవించారు.

బుధవారం కాకినాడలోని 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర మంత్రి గంగ్వార్‌కు రాజమహేంద్రవరం మధురపూడి విమానాశ్రయం వద్ద పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనస్వాగతం పలికారు. రాష్ట్రంలో జరిగిన ఇఎస్ఐ అవినీతిని తక్షణమే దర్యాప్తు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. అలాగే అమలాపురం పార్లమెంటు నియోజకవర్గానికి కూడా ఇఎస్ఐ ఆసుపత్రిని త్వరితగతిన కేటాయించాలని నల్లా పవన్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి, బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు అయ్యగారి కృష్ణసుందర్, బీజేపీ మజ్దూర్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వీరబాబు, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంసాని వెంకటరత్నకుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గనిశెట్టి అరవింద్, బీజేపీ నాయకులు కాటా బాలయ్య, అయ్యల బాషా తదితరులు వినతిపత్రాన్ని అందజేసారు.


## నైతిక విలువలే సామాజిక దిక్సూచి

**- అంగరంగ వైభవంగా శ్రీనగర్ ఆదిత్యస్కూల్ 35వ వార్షికోత్సవాలు (ప్రఫుల్లమ్)**

కాకినాడ : విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు పాటిస్తే, అదే భవిష్యత్తులో సామాజిక దిక్సూచి కాగలదని జిల్లా అటవీశాఖాధికారి నందినీ సలారియా పేర్కొన్నారు.శ్రీనగర్ ఆదిత్యస్కూల్ 35వ వార్షికోత్సవాలు (ప్రఫుల్లమ్) మంగళవారం ఆనందోత్సాహాలతో కోలాహలంగా నిర్వహించిన సందర్భంగా జరిగిన సభలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలోనూ సామర్థ్యాన్ని ప్రకటించడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఎమ్.రమణి 2019-20 వార్షిక నివేదికను సమర్పిస్తూ, తమ విద్యార్థులు జాతీయస్థాయిలో అనేక పోటీపరీక్షలలో విజయం సాధిస్తున్నారని, వారికి తదనుగుణంగా ఉపాధ్యాయవర్గం వారి అనుభవాన్ని జోడించి అంకితభావంతో శిక్షణనందిస్తున్నారని అన్నారు. విజేతలుగా నిలిచినవారికి వివిధ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందినవారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి మరియు ఆదిత్య హాస్టల్స్ డైరెక్టర్ ఎన్.లక్ష్మీరాజ్యం దంపతులు బహూకరించారు. అనంతరం అతిధులను శాలువా-పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే వివిధ వినోద కార్యక్రమాలు ప్రదర్శించబడ్డాయి. స్థానిక అతిధులు, తల్లిదండ్రులు, ఇతర పట్టణ ప్రముఖులను ఈ కార్యక్రమాలు విశేషంగా ఆకర్షించాయి.

ఆద్యంతం ఆనందోత్సాహాలతో నిర్వహింప బడిన సంరంభంలో వైస్-ప్రిన్సిపాల్ ఎన్.శ్రీదేవిరెడ్డి, ఆదిత్య స్కూల్స్ కో-ఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు పాల్గొని విజయవంతంగా కార్యక్రమాల నిర్వహణను పర్యవేక్షించారు. ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కె.దీపక్‌రెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్లు ఎన్.శృతిరెడ్డి, ఎన్.సుగుణరెడ్డి, శ్రీనగర్ ఆదిత్యస్కూల్ ప్రిన్సిపాల్ ఎమ్.రమణి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడు విజయ్‌సాయి రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన గెడ్డం ఉమ



పరవాడ:ఇటీవల జగన్ మోహన్ రెడ్డి నేతృత్వం లోని ప్రభుత్వం దాదాపుగా 15 సంవత్సరాలు తర్వాత సింహాచలం దేవస్థానం పాలకమండలి నీ ప్రతిష్టాత్మకంగా ప్రకటించినట్టువంటి నేపధ్యం లో విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలానికి చెందినటువంటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి గెడ్డం ఉమ స్థానం దక్కించుకున్న సందర్భం లో తనకు ఇంత ప్రాధాన్యం వున్నటువంటి పాలకమండలి లో చోటు ఇచ్చినందుకు జగన్ మోహన్ రెడ్డి గారికి ఆదే విధంగా విజయ్ సాయి రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేసారు. బుధవారం హైదరాబాద్ లో గల విజయ్ సాయి రెడ్డి నివాసం లో విజయ్ సాయి రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలుసుకొని తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వొమ్ము చేయకుండా తన సాయి శక్తుల ఆలయ అభివృద్ధి కి అంకితభావం తో కృషి చేసి ప్రభుత్వానికి దేవస్థానం కి మంచి పేరు తీసుకువస్తనని గెడ్డం ఉమ తెలియచేశారు

## రోటరీ సమ్మిట్ స్ఫూర్తినిచ్చింది : అజయ్ రెడ్డి



కాకినాడ: కలకత్తాలో నిర్వహించిన రోటరీ ఇండియా సెంటినీరియల్ సమ్మిట్ లో పాల్గొనడం అంతార్జతీయ పరంగారోటరీ అందిస్తున్న వివిధరకాలసేవలు అవగాహనచేసుకోవడానికి ఎంతో వీలుకలిగిందని తమకు స్ఫూర్తినిచ్చేవిధంగా ఈ సదస్సు మూడురోజులపాటు ఘనంగా నిర్వహించారని రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ కార్యదర్శి అజయ్ రెడ్డి అన్నారు. క్లబ్‌నుండి ఈ సదస్సుకు పాల్గొని వచ్చిన తరువాత సదస్సువివరాలను ఆయన వివరిస్తూ ఈ సదస్సుకు 32 దేశాలనుండి సుమారు 4వేలమందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారని చెప్పారు. భారతదేశంలో రోటరీ ఏర్పాటుచేసి 100 సం॥ సందర్భంగా కలకత్తా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగిందని అన్నారు. రానున్న తరానికి అవసరమైన సేవా కార్యక్రమాలు నిర్వహించే అంశంపై పలుసూచనలు చేసారని వాటిని అమలుచేయడం ద్వారా రోటరీ ఖ్యాతి దశదిశల వ్యాప్తిచెందడానికి మరింతగా దోహదపడుతుందన్నారు. మా క్లబ్ పూర్వాధ్యక్షులు పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. ఎస్.వి.ఎస్.రావు స్వీయ పర్యవేక్షణలో క్లబ్‌లో అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని క్లబ్ అధ్యక్షులు డా. సతీష్ వైద్యులు కావడం వ్యక్తిగత కారణాల వల్ల ఈ సదస్సులో పాల్గొనకపోవడం జరిగిందని వివరించారు. ఎంతో అనుభవం గడించిన అంతర్జాతీయ రోటరీ పూర్వాధ్యక్షులు మరియు రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు ఈ సదస్సులో పాల్గొని వారివారి అనుభవాలు సూచనలు అందించడంవల్ల రోటరీలో జరుగుతున్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలను అవగాహన చేసుకోవడానికి ఈ వేదిక ఎంతో ఉపయోగపడిందని చెప్పారు. సదస్సులో తీసుకునే ప్రతీ విషయాన్ని తమ తమ క్లబ్‌ల ఆధ్వర్యంలో మరింతగా నిర్వహించేందుకు ఈ సూచనలు ఉపయోగపడతాయని ఆయన చెప్పుకొచ్చారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ కాకినాడ ఏర్పాటుచేసి 25వ సం॥ లో విజయవంతంగా పయనిస్తోందని మా క్లబ్‌నుండి సత్తిరవిరెడ్డి, పద్దరాజు, నరసింహారావు, జి.కె. శ్రీనివాస్, ఆవాలమూర్తి, డా. రామకృష్ణ, ఉదయభాను మరియు మా డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎమ్. వీరభద్రారెడ్డి, వాకచర్ల సూర్యంతోపాటు కాకినాడనుండి రోటరీ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారని చెప్పారు.



చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కుమార్తె నిశ్చితార్థం కార్యక్రమానికి హాజరై ఆశీర్వచనాలు అందజేస్తున్న మంత్రి అవంతి శ్రీనివాస్, నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్, ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు మరియు నగర ప్రముఖులు





పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావును సర్క్యూట్ హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిసిన ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ఆదినారాయణ. చిత్రంలో అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

## పురుషోత్తంరావుకు అనిశా ఏఎస్పీగా పదోన్నతి



మధురవాడః మహా విశాఖ 4 వ వార్డ్ పరిధి బక్కన్నపాలెంలోగల 16వ ఏపీఎస్పీ బెటాలియం లో విధులు నిర్వహిస్తున్న డిఎస్పీ/ఏసీ ఎ. పురుషోత్తం రావు కు ఏసీబీ ఏఎస్పీగా ప్రొమోషన్ వచ్చినందుకు గాను బుధవారం బెటాలియన్ ఆవరణలో కమాండెంట్ వి. జగదీష్ కుమార్ శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా పురుషోత్తం రావు మాట్లాడుతూ ఇక్కడ విధులు నిర్వహించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, అలాగే అందరు నిబద్ధతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సీఎం పి. లోకనాధబాబు, ఏఓ నీలకంఠ రావు, యూనిట్ మెడికల్ ఆఫీసర్స్ ఎ. తేజోవతి, ఆర్.ప్రమీల, ఆర్ఐలు కె.తులసి రావు, కె.సమర్పణ రావు, కె.తులసి దాస్, యస్. చంద్ర శేఖర్ రావు మరియు ఆర్ఎస్ఐలు, ఎఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఫిలిస్ రహిత బిడ్డ కోసం చర్యలు



విశాఖపట్నం: జిల్లాలో ఐ.సి.టి.సి కౌన్సిలర్స్ మరియు ల్యాబ్ టెక్నిషియన్స్‌కు బుధవారం ఉదయం 09.30 నుండి మెంటల్ హాస్పిటల్, సెమినార్ హాల్ , చెస్ట్ హాస్పిటల్ ఎదురుగా, విశాఖపట్నం నందు 18 నెలల ఏంటీ బాడీ పరీక్షలు హెచ్ .ఐ .వి మరియు సిఫిలిస్ రహిత బిడ్డ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముక్య అతిదిగా జిల్లా క్షయ నివారణ అధికారి డా. వసుంధర, జిల్లా లేప్రోసి నుక్లియస్ వైద్యాదికారి డా. సత్యవాణి, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శైలజ, జిల్లా సూపర్వైజర్ వీరభద్రరావు, సాతీ కోఆర్డినేటర్ రామానాయుడు మరియు జిల్లాలో ఐ.సి.టి.సి కౌన్సిలర్స్ మరియు ల్యాబ్ టెక్నిషియన్స్ హాజరు అయినారు. ముఖ్యంగా జిల్లా క్షయ నివారణ అధికారి డా. వసుంధర గారు పోస్టర్ , కరపత్రం విడుదల చేశారు. పుట్ట బోయే ఏ బిడ్డ హెచ్ .ఐ .వి మరియు సిఫిలిస్ బారిన పడకోడదని తెలియజేసారు. ఈ సందర్భంగా క్షయ మరియు హెచ్.ఐ.విపై అందరూ కలసి పనిచేయాలని తెలిపారు.



గ్రేటర్ విశాఖ 67వ వార్డు బాజీ జంక్షన్ బుచ్చిరాజుపాలెం వద్ద ఆర్ఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌ను విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారు విచ్చేసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో మంత్రి అవంతి శ్రీనివాస్ మరియు నిర్వాహకులు పాల్గొన్నారు.

## పోషణ్ అభియాన్ అమలులో అగ్రగామి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

### రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ కృతికా శుక్లా

విజయవాడ: పోషకాహార లోపాలకు ముగింపు పలుకుతూ శిశు మరణాలను నివారించేందుకుగాను కేంద్ర ప్రభుత్వ ప్రయోజిత పథకంగా ఉన్న పోషణ్ అభియాన్ కార్యక్రమం అమల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా గుర్తింపును దక్కించుకుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. నీతి అయోగ్ వెలువరించిన వార్షిక నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేసిందని పేర్కొన్నారు. నీతి అయోగ్ పలు అంశాలకు సంబంధించి ప్రతి సంవత్సరం వార్షిక నివేదికను విడుదల చేస్తుండగా, అందులో పోషణ్ అభియాన్ కార్యక్రమాల అమలు ఒకటిగా ఉందన్నారు. పరిపాలన-వ్యవస్థాగత యంత్రాంగం, సేవలు అందించడం - సామర్థ్యాలు పెంచుకోవడం, వ్యూహం - ప్రణాళిక , కార్యక్రమాల అమలు వంటి నాలుగు అంశాల ఆలంబనగా నీతి అయోగ్ పోషణ్ అభియాన్ అమలులో ముందున్న రాష్ట్రాలను గుర్తించటం జరిగిందన్నారు. ఈ నాలుగు విభాగాలలోనూ తనదైన సత్తా చూపిన



ఆంధ్రప్రదేశ్ అన్నింటా ప్రధమస్థానంలో నిలిచి ఈ ప్రత్యేక గుర్తింపును పొందగలిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో , ఆయన సూచనల మేరకు చేపడుతున్న కార్యక్రమాల ఫలితంగానే తమకు ఈ గుర్తింపు దక్కిందని కృతికా శుక్లా వివరించారు.



నగరంలోని లాసెన్స్‌బే కాలనీలో పోస్టాఫీసులో నూతనంగా నిర్మించిన ఎంపీ ఎం.వి.వి. సత్యనారాయణ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి మంత్రులు బొత్స సత్యనారాయణ, అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు గుడివాడ అమర్‌నాథ్, తిప్పల నాగిరెడ్డి, వీఎంఆర్‌డిఏ ద్రోణంరాజు శ్రీనివాస్ జి.వి. ఉత్తర సమన్వయ కర్త కె.కె.రాజు, నగర ప్రముఖులు పాల్గొని ఎంపీ ఎంవివి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.





నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎంపీ ఎంవివి సత్యనారాయణను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైకాపా ఉత్తర నియోజకవర్గ 35వ వార్డు అధ్యక్షుడు కట్టమూరి సతీష్, 37వ వార్డు సీనియర్ వైకాపా నాయకుడు నీలి రవి

# ఉత్తరాంధ్రలో అడుగుపెట్టే అర్హత బాబుకు లేదు

## - మంత్రి ధర్మాన కృష్ణదాస్

శ్రీకాకుళం: అన్ని రంగాల్లో వెనకబడిన ఉత్తరాంధ్రను పరిపాలన రాజధానిగా చేసి, అన్ని ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దూరదృష్టితో ఒక ప్రణాళికాబద్ధమైన నిర్ణయం తీసుకుంటే దాన్ని వ్యతిరేకిస్తున్న చంద్రబాబు నాయుడుకి ఉత్తరాంధ్రలో అడుగుపెట్టే అర్హత లేదని మంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మన వ్యక్తిత్వాలను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చంద్రబాబు ప్రజా చైతన్య యాత్ర ఉందని, పరిపాలన రాజధానిగా విశాఖ వద్దంటున్న ఆయన ఏ మొహం పెట్టుకుని ఇక్కడ పర్యటిస్తారని ప్రశ్నించారు. శాంతియుత నిరసనల రూపంలో బలంగా ఆయన పర్యటనను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉత్తరాంధ్ర వెనుకబాటు తనాన్నే ఆయన ఇప్పటికీ కోరుకుంటున్నాడని విశాఖ, విజయనగరం పర్యటనలతో పరోక్షంగా ఆయన అభిప్రాయం అదేలా కనిపిస్తోందని చెప్పారు. ఆయన తన గత ఐదేళ్ల పరిపాలనలో ఉత్తరాంధ్రను అట్టడుగు స్థాయికి నెట్టేశాడని, వనరులు ఎన్ని ఉన్నా సరే నిర్లక్ష్యం చేసి, ముఖ్యంగా నీటి పారుదల రంగాన్ని ఒడిస్సా వివాదాల నేపథ్యం చూపించి, వారితో చర్చించకుండా కాలయాపన చేశారని విమర్శించారు. ఈ నాటికీ ఉత్తరాంధ్ర గిరిజన ప్రాంతాల్లో వైద్య, ఆరోగ్య సదుపాయాలు పూర్తిస్థాయిలో లేక బాలింతలు, శిశువుల మరణాలలో అవిభక్త రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉందని, దీన్ని హైరిస్క్ ప్రాంతంగా ప్రభుత్వమే అధికారికంగా ప్రకటించిందని గుర్తు చేశారు. ఇప్పటికీ రహదారి సౌకర్యాలు లేక డోలీ లతోనే తల్లి బతుకుతుందా? బిడ్డ బతుకుతుందా? అనే అనుమానంతోనే ఆసుపత్రికి తీసుకెళ్లాలి వస్తోందని విశాఖ రాజధాని అయితే ఈ పరిస్థితి మారదా?నని ప్రశ్నించారు. ఇక్కడ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, విద్యా సౌకర్యాలు సైతం అంతంత మాత్రమేనని, రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అనేక జాతీయ విద్యా సంస్థలలో ఒక్క దానిని కూడా శ్రీకాకుళం రాకుండా అన్యాయం చేశారని వివరించారు. మత్స్యకారులని ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఎన్నికల ముందు మభ్యపెట్టి, గిరిజనులకు వారికి మధ్యలో ఘర్షణలు పుట్టించారని, ఉపాధి కోసం ఉత్తరాంధ్ర నుంచి వెళు తున్న మత్స్యకారులు అన్యాయంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక దేశాల జైళ్లలో మగ్గుతుంటే వారిని విడిపించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కనీసం ఆయా కుటుంబాలకు నష్టపరిహారం ఇచ్చుయినా ఆదుకోలేదని విమర్శించారు. అనేక కులాల్ని బీసీ గ్రూపులో చేరుస్తానని, మరికొందరిని గ్రూపులు మారుస్తానని నమ్మించాడని, ఏవి అమలు చేయలేదని ఉత్తరాంధ్రను వంచించిన ఈ మనిషా ఇక్కడ పర్యటనకు వచ్చేదని ఆ ప్రకటనలో తీవ్రంగా



దుయ్యబట్టారు. పరిపాలన రాజధాని పేరుతో విశాఖ అభివృద్ధి చేస్తే దాని చుట్టుపక్కల ఉండే ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని భావిస్తున్న ప్రజల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని అమరావతిలో ఆందోళన పేరుతో కృత్రిమ ఉద్యమాన్ని సృష్టించి, పరామర్శల పేరుతో వాళ్లను రెచ్చగొట్టి అడ్డుకుంటున్న చంద్రబాబు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఇక్కడికి వస్తారని కృష్ణదాస్ తీవ్రంగా ఆక్షేపించారు.

## విశాఖపట్నం పోర్టు ట్రస్ట్‌ను సందర్శించిన ఆదిత్య మిట్టల్



విశాఖపట్నం: అర్సెలర్ మిట్టల్ గ్రూప్ సంస్థల చైర్మన్ శ్రీ ఆదిత్య మిట్టల్ బుదవారం విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ ను సందర్శించారు. విశాఖపట్టణం పోర్డు ట్రస్ట్ డెప్యూటీ చైర్మన్ పి. ఎల్ హరనాథ్ ఆదిత్య మిట్టల్ టీమ్ కు సాదర స్వాగతం పలికారు. పోర్టు లో జరుగుతున్నా కార్యకలాపాలను వివరించేందుకు పోర్టు పర్యటనను అధికారులు ఏర్పాటు చేశారు. పోర్టు డెప్యూటీ చైర్మన్ శ్రీ పి. ఎల్ హరనాథ్ పోర్టు లో జరుగుతున్న కార్యకలాపాలను వారికి వివరించారు. అనంతరం విశాఖపట్నం పోర్డు డెప్యూటీ చైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోర్టు కార్యకలాపాలను వారికి వివరించారు. పోర్టులో ఉన్న మౌలిక వసతులు, సరుకు రవాణా కు ఉన్న సదుపాయాలు, ఆధునికీకరణ, యాంత్రీకరణ, కవర్డ్ స్టోరేజి సదుపాయం, సోలార్ పవర్, పోర్టు అంతర్గత



అవసరాలకోసం వినియోగిస్తున్న నీటి శుద్ధి కేంద్రం, పెట్టుబడుల అవకాశాలు, ఎగుమతి, దిగుమతులు వంటి అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీకి వివరించారు. వీటితో పాటుగా విశాఖపట్నం పోర్టు ట్రస్టులో ఇటీవలే చేపట్టిన పలు అంశాలను కమిటీకి వివరించారు. కేప్, సూపర్ కేప్ నౌకలను ఇన్నర్ హార్బర్ లోకి తీసుకు వచ్చేందుకు సింగపూర్ లో చేపట్టిన అనుకరణ అధ్యయనం గురించి కమిటీకి వివరించారు. విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్ లో జరుగుతున్న కార్యకలాపాల పట్ల ఆదిత్య మిట్టల్ ఆనందం వ్యక్తం చేశారు. పోర్టు చేపడుతున్న అభివృద్ధి పనులను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు విభాగాల అధిపతులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.


Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com